చేయి చేయి కలుపుదాం-చంద్రన్నకు మద్దతు పలుకుదాం

విశాలాంధ్ర- వెంకటగిరి: తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా వెంకటగిరి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు డాక్టర్ మస్తాన్ యాదవ్ ఇటీవల రెండు కార్యక్రమాలు నిర్వహించారు.చంద్రబాబు నాయుడు ఆయురారోగ్యాలతో ఉండాలని కడిగిన ముత్యంలే త్వరగా విడుదల కావాలని చంద్రన్న కోసం చండీయాగం పూజా కార్యక్రమాలు నిర్వహించారు. రాష్ట్రాన్ని బోడిగుండుగా మార్చిన ఈ జగన్మోహన్ రెడ్డికి నిరసనగా డాక్టర్ మస్తాన్ యాదవ్ ఆధ్వర్యంలో అరగుండు కార్యక్రమం నిర్వహించి చంద్రబాబుకు గారికి మద్దతు తెలిపారు. డాక్టర్ మస్తాన్ యాదవ్ వెంకటగిరి నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు కురుగొండ్ల రామకృష్ణ తో కలిసి నియోజకవర్గంలో 26 రోజులు పాటు రిలే నిరాహార దీక్షలో పాల్గొనిలిలిమూడవ కార్యక్రమంచేయి చేయి కలుపుదాం - చంద్రన్నకు మద్దతు పలుకుదాం అనే కార్యక్రమం శ్రీకారం చుట్టారు. వెంకటగిరి పట్టణంలో 15 వ వార్డ్ గొల్లపాలెంలో వెలిసివున్న శ్రీ అంకమ్మ తల్లిని దర్శించుకొని పూజా కార్యక్రమాలు నిర్వహించి చంద్రబాబు త్వరగా విడుదల కావాలని కోరుకుంటూ. చేయి చేయి కలుపుదాం చంద్రన్నకు మద్దతు పలుకుదాం అని కార్యక్రమం ప్రారంభించారు. డాక్టర్ మస్తాన్ యాదవ్ స్థానిక 15వ వార్డ్ గొల్లపాలెం కావడంతో చిన్నటి జ్ఞాపకాలు గుర్తు చేసుకొని ప్రజలందరినీ ఆప్యాయంగా పలకరించి,స్థానిక టీడీపీ నాయకులతో, ప్రజలతో, కార్యకర్తలతో, స్నేహితులతో కలిసి గొల్లపాలెం అంతా తిరిగి బాబు అక్రమ అరెస్టును ప్రజలకు వివరించారు. అలాగే చంద్రబాబు విడుదల చేసిన భవిష్యత్తు గ్యారెంటీ మినీ మేనిఫెస్టో గురించి తెలియజేస్తూ రానున్న 2024 వ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ బలోపేతానికి కృషిచేసి శ్రీ నారా చంద్రబాబునాయుడు గారిని ముఖ్యమంత్రి చేసే ధ్యేయంగా పనిచేయాలని డాక్టర్ మస్తాన్ యాదవ్ గారు సూచించారు.లిడాక్టర్ మస్తాన్ యాదవ్ తెలియజేస్తూ చేయి చేయి కలుపుదాం చంద్రన్నకు మద్దతు పలుకుదాం.. అన్నారు. ఈ కార్యక్రమం వెంకటగిరి నియోజకవర్గంలో ఆరు మండలాలు అన్ని గ్రామాల్లో ఏర్పాటు చేసి బాబు అక్రమ అరెస్టును ప్రజలందరికీ వివరించునన్నారు. ఈ కార్యక్రమంలో వెంకటగిరి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు,కార్యకర్తలు,అభిమానులు డాక్టర్ మస్తాన్ యాదవ్ స్నేహితులు పాల్గొన్నారు.

ప్రజలు కోసమే జగన్ సీఎం కావాలి-ఏపీకి జగన్ ఎందుకు కావాలి

కార్యక్రమంలో మంత్రి భర్త ఆర్కే సెల్వమని మరియు సోదరులు వైరాం ప్రసాద్ రెడ్డి

విశాలాంధ్ర-పుత్తూరు టౌన్: ఆంధ్రప్రదేశ్ కు జగనే ఎందుకు కావాలిఅంటే సంక్షేమం, అభివృద్ధి కోసమని ప్రతి పేదవాడు ఎలుగెత్తి చెబుతున్నాడని పర్యాటక శాఖ మంత్రి ఆర్కే రోజా సోదరులు వై. రామ్ ప్రసాద్ రెడ్డి అన్నారు. ఆదివారం నగరి పట్టణంలోని ఏజేఎస్ కళ్యాణ మండపం లో ఏపీకి జగనే ఎందుకు కావాలి? అనే అంశం. నగరి రూరల్ అండ్ మున్సిపాలిటీ సంబంధించిన వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు ప్రజా ప్రతినిధులు వాలంటరీలు గృహసారధిలో కన్వీనర్లు పై సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా రామ్ ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ నేడు రాష్ట్ర ప్రజ లంతా సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమా లతో ఎంతో సంతోషంగా ఉన్నారని చెప్పారు ఈ సంతోషం ఇలాగే కొనసాగాలంటే ఏపీకి జగనన్న మళ్లీ సీఎం కావాల్సిందేనని తేల్చి చెప్పారు ఈ కార్యక్రమంలో నగరి మున్సిపాలిటీ మరియు రూరల్ మండలం ఎంపీపీ చైర్మన్ వైస్ చైర్మన్లు వైస్ ఎంపీపీ లో సచివాలయ కన్వీనర్లు మండల కన్వీనర్లు పార్టీ కన్వీనర్లు గృహసారుదులు కౌన్సిలర్లు సర్పంచులు ఎంపీటీసీలు కోఆప్షన్ సభ్యులు స్టేట్ డైరెక్టర్లు వాలంటరీలు ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

ముస్లింలకు అధిక ప్రాధ్యానం సీఎంజగన్‌కే సాధ్యం

ఉపముఖ్యమంత్రి అంజాద్ బాషా

విశాలాంధ్ర-పీలేరు:- ముస్లింలకు అధిక ప్రాధ్యానం సీఎం.జగన్ కె సాధ్యమని ఉపముఖ్యమంత్రి అంజాద్ బాషా పేర్కొన్నారు. పీలేరు షేక్ జీనత్ షఫీ పీలేరు సర్పంచ్ అయిన సందర్భంగా ఆదివారం ఏపీ డిప్యూటీ సీఎం అంజాద్ భాష షఫీ స్వగృహమునకు విచ్చేసి శుభాకాంక్షలు తెలిపారు.జీనత్ షఫీ ఆయనకు సాదర స్వాగతం పలికారు.

మిట్స్ కళాశాల విద్యార్థుల్లు థర్మల్ పవర్ ప్లాంట్ల సందర్శన

విశాలాంధ్ర -మదనపల్లె: మదనపల్లె ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ సైన్స్ లో మెకానికల్ విభాగము లో బి.టెక్ రెండవ సంవత్సరము చదువుతున్న విద్యార్థులు ఇండస్ట్రీ విసిట్ లో భాగంగా ప్రొద్దుటూరు లోని రాయలసీమ థర్మల్ పవర్ ప్లాంట్ ను సందర్శించారు. ఏపీ పవర్ జనరేషన్ కార్పోరేషన్ లిమిటెడ్ ఆధ్వర్యంలోని బొగ్గు ఆధారిత విద్యుత్ ప్లాంట్లలో ఇదీ ఒకటి అని, ఇందులో విద్యుత్ ను తయారుచేసే విధానాలను అక్కడ ఉన్న సాంకేతిక పరికరాలను చూసి విద్యార్థులు అవగహన పెంచుకున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి. యువరాజ్ అన్నారు. ఇందులో 210 మెగావాట్లు గలవి 5 యూనిట్లు, 600 మెగావాట్లు గలవి 1 యూనిట్ కలిగి ఉన్నాయి అని ఈ ఐదు ప్లాంట్ లను విద్యార్థులు సందర్శించినట్లు ఆయన అన్నారు. విద్యార్థుల కు విద్యుత్ ఉత్పత్తి పై ప్రాక్టికల్‌గా వారు గ్రహిస్తే వారి భవిష్యత్ కు ఉపయోగ పడుతుందని ఆయన అన్నారు. విద్యార్థుల తో పాటు అధ్యాపకులు రాజేష్ మరియు రఘు లో ఇందులో పాల్గొన్నట్లు ఆయన అన్నారు.

గృహ సారథులు, వాలంటీర్లే ప్రధాన పాత్ర పోషించాలి

విశాలాంధ్ర-పీలేరు:-గృహసారథులు వాలంటీర్లు పార్టీకి ప్రధాన పాత్ర పోషించాలని జెసిఎస్ మండల కన్వీనర్ రెడ్డప్ప తెలిపారు. ఆదివారం స్థానిక మండల కేంద్రంలోని అజయ్ ఫంక్షన్ హాల్ నందు జరిగినటువంటి సమావేశంలో మండల విస్తృత స్థాయి సమావేశాలు నిర్వహించడం లో భాగంగా ఎంపీపీ వేంపల్లి నూర్జహాన్ జడ్పిటిసి పద్మజ లోక వర్ధన్ మండల కన్వీనర్ చింతల రమేష్ రెడ్డి ఆధ్వర్యంలో సమావేశాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా మాజీ మార్కెపెడ్ చైర్మన్ నల్లారి తిమ్మారెడ్డి మాట్లాడుతూ మండలంలోని పార్టీకి పని చేసేటటువంటి గృహసారథులు మరియు వాలంటీర్లు ప్రభుత్వ పథకాలను నలుమూలల చేరవేసి, అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి పథకాలు అమలు అయ్యే విధంగా చూస్తేనే పార్టీ బలోపేతం అవుతుందని కనుక ప్రధాన పాత్ర పోషించే వారిలో గృహ సారథులు, వాలంటీర్లు ముఖ్యమని ఇది ప్రతి ఒక్కరు గమనించాలని కోరారు. ప్రతి ఇంటికి గృహసారదులు వాలంటరీ వెళ్లి వారు అనుమతితో పార్టీ యొక్క జెండా ఆవిష్కరణ చేయించాలని ఈ సందర్భంగా తెలిపారు. రాబోవు ఎన్నికలలో తిరిగి జగన్మోహన్ రెడ్డిని సీఎం చేస్తూ స్థానిక ఎమ్మెల్యేచింతల రామచంద్రారెడ్డిని గెలిపించి అత్యధిక మెజారిటీతో ఎంపీ పార్లమెంట్ నియోజకవర్గ సభ్యుడు పెద్దిరెడ్డి మిధున రెడ్డిని కూడా గెలిపించాలని సభను ఉద్దేశించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్సీ సెల్ కార్యదర్శి వి హరి, ఎమ్ఐ షోరూం అధినేత హనీఫ్, మండల వైస్ ఎంపీపీ శ్రీకాంత్ యాదవ్, సర్పంచ్ వెంకటరెడ్డి, ఎంపీటీసీ టోగేస్ వార్డు మెంబర్లు ఖాదర్బాషా, అజయ్, విశ్వనాథ, సోషల్ మీడియా కన్వీనర్ భాను ప్రకాష్ ,విద్యార్థి విభాగం నాయకుడు మలతోటి నరేష్, ఇందిరమ్మ కాలనీ మూర్తి, కొవ్వూరి ఖతర్ వల్లి, నూర్ మహమ్మద్, తదితరులు పాల్గొన్నారు.

గుర్రం జాషువా అవార్డు గ్రహీతకు అభినందన కార్యక్రమం

విశాలాంధ్ర-పీలేరు:-గుర్రం జాషువా జాతీయ స్థాయి జీవిత సాఫల్య పురస్కారం అందుకున్న ఖాదర్ బాష షేక్ కు పీలేరులో అభినందన కార్యక్రమం చేశారు. వివిధ రంగాల్లో నిష్ణాతులైన వారిని అభిలాష హెల్పింగ్ హాండ్స్ ఆర్గనైజేషన్ ఎంపిక చేసి గత నెల 24న హైదరాబాదులో గుర్రం జాషువా జయంతిని పురస్కరించుకుని, జాతీయ స్థాయి జీవిత సాఫల్య పురస్కారాలను ప్రధానం చేశారు. అవార్డు అందుకున్న వారిలో అన్నమయ్య జిల్లా పీలేరుకు చెందిన సీనియర్ జర్నలిస్ట్, అంతర్జాతీయ బహుభాషా రంగస్థల, టివి, సినీ కళాకారుడు ఖాదర్ బాష షేక్ కూడా ఉన్నారు. ఈ సందర్భంగా ఆదివారం రాత్రి స్థానిక విఎస్ నర్తనశాలలో ఫైన్ సొసైటీ ఆధ్వర్యంలో ఆయనకు అభినందన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో వక్తలు మాట్లాడుతూ ఖాదర్ బాష బాల నటుడిగా నటన జీవితాన్ని ప్రారంభించి అంచలంచెలుగా బహుభాషా అంతర్జాతీయ కళాకారుడి స్థాయికి ఎదిగి తన సొంత ఊరికి వన్నె తెచ్చారని అన్నారు. ఎదిగే కొద్దీ ఒదిగి ఉండాలన్న లక్షణాలు ఖాదర్ బాషాలో మెండుగా ఉన్నాయని వారు ప్రశంసించారు. పీలేరు లాంటి చిన్న ప్రాంతంలో ఆయన ఉంటున్నా విశ్వఖ్యాతి చెందిన దేశాల్లోనే కాకుండా, మన దేశ ప్రధాన నగరాల్లోని అనేక చోట్ల ఈ నటుడు ఎన్నో ప్రదర్శనల్లో పాల్గొని తనకంటూ ఓ ప్రత్యేక గుర్తింపును, స్థానాన్ని, పేరు, ప్రఖ్యాతులను తెచ్చుకోవడం పీలేరుకే గర్వకారణమని కొనియాడారు. ఈ సందర్భంగా ఆయనను సన్మానించి, సత్కరించారు. కార్యక్రమంలో విఎస్ నర్తనశాల వ్యవస్థాపకులు, సీనియర్ రంగస్థల, టీవీ, సినీ కళాకారులు వి. మయూర్ నాథ్ శర్మ, ప్రముఖ కవి విశ్రాంత ప్రధానోపాధ్యాయులు సరస్వతీ శ్రీరామరాజు, ఫైన్ సొసైటీ అధ్యక్షులు బాబ్ జాన్, అపిట్కో ప్లేస్మెంట్ ఆఫీసర్ చిరంజీవి (జాఫర్), వార్డు సభ్యులు హబీబ్ బాష, యూట్యూబర్లు సురేష్, మల్లికార్జున, మహేష్, విజయ్, కృష్ణ, బాలకృష్ణ, రాజు, తదితరులు పాల్గొన్నారు.

క్రీడలతో శారీరక దృఢత్వం

ఉమ్మడి చిత్తూరు జిల్లా అండర్ 17 బాయ్స్ అండ్ గర్ల్స్ తైక్వాండ్ పోటీలు ప్రారంభించిన చెవిరెడ్డి మోహిత్ రెడ్డి

విశాలాంధ్ర -తిరుపతి రూరల్ :క్రీడలతో విద్యార్థుల్లో శారీరక దృఢత్వంతో పాటు మానసిక ఒత్తిడిని అధిగమించవచ్చు అని తుడా చైర్మెన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి అన్నారు.ఉమ్మడి చిత్తూరు జిల్లా అండర్ - 17 బాయ్స్ అండ్ గర్ల్స్ తైక్వాండ్ పోటీలు, ఎంపికల ప్రక్రియ ఆదివారం తిరుపతి రూరల్ మండలం పెరుమాళ్ళపల్లి జడ్పీ హైస్కూల్ లో జరిగాయి.ముఖ్యఅతిథిగా తుడా ఛైర్మెన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి హాజరై ప్రారంభించారు.నేటి కాలంలో విద్యార్థుల్లో ఆత్మ రక్షణకు సంబంధించి క్రీడలను ప్రోత్సహించాలని సూచించారు.ఇలాంటి పోటీలను పట్టణాలకే పరిమితం కాకుండా పల్లెల్లో కూడా ప్రారంభించాలన్నారు.నాడు - నేడు పథకం కింద పాఠశాల అభివృద్ధి చేశారన్నారు.కార్పొరేట్ తరహాలో ప్రభుత్వ పాఠశాలలు అందంగా రూపుదిద్దుకున్నాయని వివరించారు. చిన్నారుల్లో క్రీడాశక్తిని పెంపొందించేందుకు నా వంతు బాధ్యతగా వ్యవహరిస్తానని వెల్లడించారు.నేటి బాలలే రేపటి పౌరులని,ఆ దిశగా వారిని గొప్పగా తీర్చిదిద్దాలని ఆకాంక్షించారు.ఈ తైక్వాండో పోటీలలో

చక్కటి ప్రతిభ కనబరిచి జిల్లాకు,రాష్ట్రానికి గొప్ప పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.ప్రభుత్వం చేపట్టిన ఆడుదాం ఆంధ్ర కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.జిల్లాలో మొదటిసారి స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో తాను ఎంపీటీసీ గా ప్రాతినిధ్యం వహిస్తున్న పెరుమాళ్ళ పల్లి పాఠశాల వేదిక కావడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.ఈ పోటీలకు చిత్తూరు,తిరుపతి అన్నమయ్య జిల్లాల నుంచి సుమారు వందమంది అమ్మాయిలు,అబ్బాయిలు పోటీ పడ్డట్లు కార్యనిర్వహణ కార్యదర్శి బట్టు నాగమల్లేశ్వరి తెలియజేశారు.

రూ.25 వేలు విరాళం

తైక్వాండో క్రీడలను ప్రోతహించేందుకు తుడా ఛైర్మెన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి పెరుమాళ్ళపల్లి జడ్పీ హైస్కూల్ కు రూ.25 వేలు వ్యక్తి గత నగదును అందజేశారు.తైక్వాండోకు కావలసిన మాట్స్ కొనుగోలు చేసుకోవాలని సూచించారు.2017 నుంచి సుమారు జిల్లా స్థాయికి 73 మంది రాష్ట్రస్థాయికి జాతీయ స్థాయికి 14 మంది ఎంపికై పతకాలు సాధించారని గుర్తు చేశారు.ఈ ఘనత పెరుమాలపల్లి పాఠశాలకి దక్కిందన్నారు.ఇందుకు కారణమైన పాఠశాల పిఈటి బట్టు నాగమల్లేశ్వరికి అభినందనలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సీపీ నాయకులు మునీశ్వర్ రెడ్డి,సర్పంచ్ మోహన్, ఉప సర్పంచ్ వెంకట్ నారాయణ రెడ్డి,ఉమ్మడి చిత్తూరు జిల్లా స్కూల్ గేమ్స్ కార్యదర్శి సురేష్ బాబు, తిరుపతి జిల్లా స్కూలు గేమ్స్ కార్యదర్శి విజయ్ కుమారి, జిల్లా వ్యాయామ సంఘ కార్యదర్శి బొందు సుబ్రహ్మణ్యం రెడ్డి, తిరుపతి రూరల్ నోడల్ హెచ్‌ఎం రవీందర్ రాజు,నోడల్ పీడీ మునిశేఖర్, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు నాగరాణి, రవిశంకర్ రాజు, విజయ్,అవినాష్, పియిటి, పీడీ తదితరులు పాల్గొన్నారు.

నిజాయితీకి నిర్బంధం ఇంకెన్నాళ్ళు..?

శ్రీకాళహస్తిలో టీడీపీ వినూత్న నిరసన

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: నిజాయితీకి నిర్బంధం ఇంకెన్నాళ్ళని టీడీపీ శ్రీకాళహస్తి పట్టణ ప్రధాన కార్యదర్శి కాసరం రమేష్ ప్రశ్నించారు. చంద్రబాబుపై నమోదు చేసిన అక్రమ కేసులకు నిరసనగా శ్రీకాళహస్తి పట్టణంలోని ఎన్టీఆర్ భవన్‌లో కాసరం రమేష్, కార్యనిర్వాహక కార్యదర్శి వజ్రం కిషోర్, బీసీ విభాగం శ్రీకాళహస్తి పట్టణ అధ్యక్షుడు పోలూరు శ్రీనివాసులు రెడ్డిల ఆధ్వర్యంలో ఆదివారం రిలే నిరాహార దీక్షలో రాజమండ్రి కేంద్ర కారాగారం సెట్టింగ్ వేసి అందులో తెలుగుదేశం పార్టీ శ్రేణులు కూర్చున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి విధించిన అక్రమ నిర్బంధం నుంచి చంద్రబాబు తన నిజాయితీని మరోసారి ప్రపంచానికి తెలియజేస్తూ నిష్కళంకుడిగా సుప్రీంకోర్టు సాక్షిగా కేసుల నుంచి బయటపడతాడని పేర్కొంటూ తెలుగుదేశం పార్టీ సాంస్కృతిక విభాగం ఆధ్వర్యంలో ఒక చిన్నపాటి నాటకాన్ని ప్రదర్శించి, ఒకరోజు ఆలస్యమైన నిజాయితీ బహిర్గతం అవుతుందన్నారు. తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శులు డా.జి.దశరధాచారి, గాలి చలపతి నాయుడు దీక్షలో కూర్చున్న వారికి నిమ్మరసం త్రాగించి దీక్ష విరమింపజేశారు. ఈ కార్యక్రమంలో రెడ్డివారి గురవారెడ్డి, తిరుపతి పార్లమెంటు అధికార ప్రతినిధి రంగినేని చెంచయ్య నాయుడు, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు రావిళ్ళ మునిరాజా నాయుడు, వన్నెకుల క్షత్రియ సాధికార సమితి రాష్ట్ర సభ్యులు మిన్నల్ రవి, తెలుగు మహిళ తిరుపతి పార్లమెంటు అధ్యక్షురాలు చక్రాల ఉషా, శ్రీకాళహస్తి పట్టణ అధ్యక్షుడు జి.విజయకుమార్, శ్రీకాళహస్తి పట్టణ కార్యనిర్వాహక కార్యదర్శి వజ్రం కిషోర్, సాంస్కృతిక విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి నెమళ్ళూరు బుజ్జి, తిరుపతి పార్లమెంటు కోశాధికారి కంఠా రమేష్, తొట్టంబేడు మండల అధ్యక్షుడు గాలి మురళి నాయుడు, రైతు విభాగం తిరుపతి పార్లమెంటు ఉపాధ్యక్షుడు ప్రకాష్ నాయుడు, బిసి విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి రేణుకాదేవి, యస్సీ విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గాదిపాకుల గోపీనాథ్, వాణిజ్య విభాగం మాజీ కార్యనిర్వాహక కార్యదర్శి వాకచర్ల గుర్రప్ప శెట్టి, తెలుగు నాడు విద్యార్థి సమాఖ్య మాజీ రాష్ట్ర కార్యదర్శి డా.యం.ఉమేష్ రావు, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు జగన్నాధం నాయుడు, ఉమ్మడి చిత్తూరు జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ ఛైర్మన్ కన్నయ్య నాయుడు, శ్రీకాళహస్తి పట్టణ సహకార బ్యాంకు మాజీ ఛైర్మన్ నారాయణ, మాజీ వైస్ ఛైర్మన్ షేక్ ఖాదర్ బాషా, శ్రీకాళహస్తి నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి మునిరాజా యాదవ్, శ్రీకాళహస్తి పురపాలక సంఘం మాజీ కౌన్సిలర్ బీమాల మునికృష్ణ, బిసి విభాగం శ్రీకాళహస్తి పట్టణ అధ్యక్షుడు పోలూరు శ్రీనివాసులు రెడ్డి, యశ్వంత్,మణికంఠ, యస్సీ విభాగం శ్రీకాళహస్తి నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి భాస్కరయ్య, యస్సీ విభాగం నాయకుడు దారా పాండు, దిలీప్, వెంకటసుబ్బయ్య, ధనంజయ నాయుడు, సాయి నాయుడు, లోకేష్, ప్రవీణ్ చౌదరి, తెలుగు మహిళా నాయకులు అమరావతి, కొణతాల మణి,దితరులు పాల్గొన్నారు.

మెడికల్, సేల్స్ రెప్రజెంటేటివ్స్ యూనియన్

56వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

విశాలాంధ్ర -తిరుపతి రూరల్ : ఆంధ్రప్రదేశ్ మెడికల్, సేల్స్ రెప్రజెంటేటివ్స్ యూనియన్ 56వ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు ఘనంగా తిరుపతి సుందరయ్య నగర్ కమ్యూనిటీ హాలు నందు జరిగాయి. ఈ కార్యక్రమానికి జిల్లా అధ్యక్షులు శ్రీనివాసులు జెండా ఆవిష్కరణ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కార్మిక చట్టాలు మార్పులను తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని చెప్పారు. అదేవిధంగా యాజమాన్యాలు డిజిటలైజేషన్ తీసుకొని వచ్చి కార్మికుల మీద విపరీతమైన పనిభారాలను మోపుతున్నాయిని,దీని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని అదేవిధంగా యాజమాన్యాలు దాడులు ఈ మధ్యకాలంలో ఎక్కువైపోయాయి దీనివల్ల సేల్స్ రిప్రెంటేటివ్ తట్టుకోలేక కార్మికులు చాలా మంది మరణిస్తున్నారని ఆవేదన వ్యక్తంచేశారు.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు యాజమాన్యాలు కార్మికుల పై దాడులను వ్యతిరేకిస్తూ నవంబర్ 30వతేదీ ఒకరోజు దేశవ్యాప్త సమ్మె చేస్తున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా కార్యదర్శి రాజేష్, రాష్ట్ర కార్యదర్శి

రామకృష్ణ, రాష్ట్ర కమిటీ సభ్యులు ఆనంద్, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి నరేంద్ర, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు గండికోట నాగవెంకటేష్, యూనియన్ నాయకులు చిరంజీవి, పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.

గాంధీపురంలో బిఎస్పీ పార్టీ కరపత్రాల పంపిణీ

విశాలాంధ్ర-మదనపల్లె: మదనపల్లి పట్టణం గాంధీపురం నందు ఇంటింటికీ బిఎస్పి ఏనుగు గుర్తు కరపత్రాలు పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బీఎస్పీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బందెల గౌతమ్ కుమార్ విచ్చేశారు. ఈ సందర్భంగా బీఎస్పీ నాయకులు మదనపల్లి పట్టణ మరియు గాంధీపురం నాయకులతో కలిసి ప్రతి ఇంటికి వెళ్లి కరపత్రాలు అందజేసి ఏనుగు గుర్తు బహుజన సమాజ్ పార్టీ ప్రాముఖ్యత తెలియజేశారు. కార్యక్రమంలో గాంధీపురం ప్రజలు తమ కాలనీలో విపరీతమైనటువంటి ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని దాంట్లో ప్రధానంగా మూడు నెలల నుండి బియ్యం పంపిణీ జరగలేదని నీళ్లు కూడా సరైన సమయానికి వదలకుండా వారానికి ఒకసారి వదులుతూ ఇబ్బందులు పెడుతున్నారని కాలువలు క్లీన్ చేయకపోవడం వల్ల వ్యాధులకు గురవుతున్నారని అర్హులకు కూడా పెన్షన్లు ఏదో ఒక రూపంలో కట్ చేసి ఇబ్బందులకు గురి చేస్తున్నారని వాపోయారు. ఇంటింటికి కరపత్రాలు పంపిణీ చేసి పార్టీ ఏనుగు గుర్తు యొక్క ప్రాముఖ్యత తెలియజేసిన అనంతరం గాంధీపురం గంగమ్మ గుడి వద్ద బీఎస్పీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బందెల గౌతం కుమార్ విలేకరులతో మాట్లాడుతూ ఎస్సీల ఓటు బ్యాంకుతో అధికారంలోకి వచ్చిన జగన్మోహన్ రెడ్డి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు స్థానిక ప్రజాప్రతినిధులు దళితుల సమస్యలు పట్టించుకున్న పాపానికి పోలేదని, దురదృష్టం ఏమిటంటే స్థానిక అధికారులు అనేకసార్లు విన్నవించుకున్న పట్టించుకున్న పాపాన పోలేదు . దళితులు ఓట్లతో అధికారంలోకి వచ్చి నేడు దళితులు సమస్యలు మాత్రం పట్టని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకుల్ని ప్రజలు దగ్గర్లోనే తరిమి కొడతారని ఓట్ల రూపంలో రాబోయే ఎలక్షన్లలో బుద్ధి చెప్తారని తెలియజేశారు. కూలీలుకెళితే గాని పొట్ట గడవని పేదలు ఉన్న ఇలాంటి కాలనీల పట్ల ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేయాలి ఇక్కడ పరిస్థితులు వీటికి పూర్తి భిన్నంగా వున్నాయి.కనుక గాంధీపురం వాసులకి బియ్యం పంపిణీ తో పాటు కాలువలు శుభ్రం చేసి అనారోగ్యానికి కాకుండా చూడాలని రోజు మంచి నీరు వదలాలని సోమవారం సాయంత్రం లోపు ఈ సమస్యలకు పరిష్కారం చూపునట్లయితే మంగళవారం రోజున నిరసన కార్యక్రమం చేపడతామని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో గాంధీపురం బీఎస్పీ మహిళా లీడర్లు సంధ్య రాణి ప్రసన్న స్థానిక బీఎస్పీ నాయకులు రమణ బాలాజీ గంగాధర్ శివ అనిల్ అరుణ్ శీను మని ప్రశాంత్ మహేష్ కన్నా రవి తదితరులు పాల్గొన్నారు

నేడు టిటిడి పాలక మండలి సమావేశం

విశాలాంధ్ర - తిరుమల : తిరుమల తిరుపతి దేవస్థానం పాలకమండలి సమావేశం సోమవారం తిరుమలలోని అన్నమయ్య భవనంలో జరగనుంది. టీటీడీ చైర్మన్ భూమన కరుణాకర రెడ్డి అధ్యక్షతన జరగనున్న ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై చర్చించనున్నారు. ముఖ్యంగా ఈనెల 15 నుండి జరగనున్న శ్రీవారి నవరాత్రి బ్రహ్మోత్సవాల ఏర్పాట్లపై ప్రధాన అజెండాగా చర్చ జరగనుంది. అలాగే భక్తుల సౌకర్యాల కల్పనలో భాగంగా అలిపిరి వద్ద పార్కింగ్ విస్తరణతోపాటు భూదేవి కాంప్లెక్స్ వద్దగల ఎస్ ఎస్ డి టోకెన్ల మంజూరు కేంద్రం వద్ద భక్తుల సౌకర్యార్థం శాశ్వత క్యూలైన్ నిర్మాణాన్ని చేపట్టే దిశగా చర్చలు సాగనున్నాయి.

విద్యుత్ షాక్‌తో కార్మికుని మృతి

విశాలాంధ్ర-పీలేరు:-పీలేరు పట్టణం కోటపల్లె వెళ్లే మార్గమధ్యంలో బీహార్ చెందిన యువకుడు ఓఇంటి నిర్మాణం పనులు జరుగుతుండగా అక్కడ పనిచేస్తూ ప్రమాదవశాత్తు విద్యుత్ వైర్లు తాకి మృతి చెందిన సంఘటన పీలేరు పట్టణంలో చోటు చేసుకుంది.పోలీసుల వివరాల మేరకు బీహార్ రాష్ట్రం మదేపురా జిల్లా ఆఖరి గ్రామం చెందిన యువకుడు అన్వర్ తన తోటి కార్మికులతో రోజు లాగే,భవన నిర్మాణ కార్మికుల తోపాటు కోటపల్లె వెళ్లే మార్గంలో ఓఇంటి నిర్మాణం జరుగుతుండగా అక్కడ పని చేస్తూ ప్రమాదవశాత్తు ఆదివారం విద్యుత్ తీగలు తాకి మృతి చెందాడు. సమాచారంతెలుసుకున్న పీలేరు ఎస్ఐ నరసింహుడు తమ సిబ్బందితో ఘటనా స్థలం చేరుకొని జరిగిన ఘటనపై వివరాలు సేకరించి కేసునమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. పూర్తివివరాలు పోలీసుల విచారణలో తెలియాల్సిఉంది.

లంకెబిందెలు ఇస్తామంటూ రెండున్నర లక్ష కుచ్చుటోపీ

విశాలాంధ్ర-పీలేరు:-తమ దగ్గర 21 లంకె బిందెలున్నాయి. మీకు ఇస్తామంటూ రెండున్నర లక్షల రూపాయలు తీసుకొని పక్కింటి మహిళకు మోసం చేసిన ఘటన పీలేరు పట్టణంలో ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది.పీలేరు పట్టణంలోని తిరుపతి రోడ్డుమార్గం నూనె విత్తుల కర్మాగారం ఎదురుగా ఉన్న రేపన వసంతమ్మ దగ్గర పక్కింటికి చెందిన మల్లిక, ఆమె కుమారులు నాగేంద్ర, బాలరాజు, కోడలు ప్రసన్న నలుగురు వసంతమ్మతో అక్కదేవతలకు పూజలు చేస్తుంటే మాకు 21లంకె బిందెలు దొరికాయి అందులో మీకు వాటా ఇస్తామంటూ మూఢ నమ్మకంతో నమ్మించి 21వేల రూపాయలు కావాలని కోరగా వసంతమ్మ నమ్మి డబ్బులు ఇచ్చానని,మరుసటి రోజు ఉదయం 51ఇవ్వాలని కోరగా వసంతమ్మ ఇంట్లో భర్తకు పిల్లలకు తెలియకుండా ఇచ్చిందని అలాపలు మార్లు సుమారు 2,50,000 రెండులక్షలయాభైవేల రూపాయలు ఇచ్చి మోసపోయానని వసంతమ్మ అంది. ఆఖరికి ఈ పంచాయతీ పోలీస్ స్టేషన్ వరకు చేరిందని, పోలీసులు కూడా మల్లిక వారి కుటుంబ సభ్యులకుపిలుచి వసంతమ్మ డబ్బువెనక్కి ఇవ్వాలని అన్నారని వసంతమ్మ ఆరోపించారు.గత ఎనిమిది నెలలుగా డబ్బు ఇవ్వకుండా వాయిదాలు వేస్తున్నారని వసంతమ్మ తన గోడును వెళ్లగక్కింది.

20 లీటర్ల సారాయి స్వాధీనం

విశాలాంధ్ర-పీలేరు:-20 లీటర్ల సారాయి స్వాధీనం, 600 లీటర్ల బెల్లం ఊట ధ్వంసం ఒకరు అరెస్ట్ రెండు కేసులు నమోదు చేయడం జరిగిందని పీలేరు స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో సీఐ. వై.గురుప్రసాద్ తెలిపారు. ఈ సందర్భంగా సీఐ మాటలాడుతు తమకు రాబడిన సమాచారము మేరకు కె.వి.పల్లి మండలము, జిల్లెలమంద, పెండ్లిపెంట గ్రామము అడవి ప్రాంతంలో దాడులు చేయగా చంద్రయ్య అనే అతని వద్ద 20 లీటర్ల సారాయి కలిగి ఉండగా అరెస్ట్ చేసి కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించడం అయినదని అన్నారు. అదే మండలం, జిల్లెలమంద తాండా తూర్పు దిశలో ఉన్న అడవి ప్రాంతం లో దాడులు చేయగా మూడు ప్లాస్టిక్ డ్రమ్ములలో సుమారు 600 లీటర్ల సారాయి తయారు చేయుటకు సిద్ధంగా ఉన్న బెల్లం ఊట ఉండగా ధ్వంసం చేసి కేసులు నమోదు చేయడం అయినదని తెలిపారు.ఈ దాడులలో పీలేరు ఎస్ఈబి. ఎస్ ఐ.లక్ష్మి నరసయ్య,హెడ్ కానిస్టేబుల్ యోగానంద, కానిస్టేబుల్ లు సుధాకర్, బాలకృష్ణ, లోకేష్ లు పాల్గొన్నారు.

జనసైనికుడిపై దాడిని ఖండించిన కలప రవి

విశాలాంధ్ర-పీలేరు:-జన సైనికుడి పై దాడిని పూర్తిగా ఖండి స్తున్నామని చిత్తూరు జిల్లా ఉమ్మడి జనసేన పార్టీ కార్యదర్శి కలపరవి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాటలాడుతు పలమనేరులో వైయస్సార్ పార్టీ గడప గడప కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యేని వెంకటేష్ గౌడ్ ను జనసేన మండల ప్రధాన కార్యదర్శి మధుబాబు ఇంటి దగ్గరికి వెళ్లడం తో అక్కడ ఎమ్మెల్యే నుఈ ప్రభుత్వంలో ఇల్లు ఇచ్చామన్నారు కదా మరి నాకు జాగా ఎక్కడున్నదో చూపిమని నిలదీయడంతో వారి దగ్గర సమాధానము లేక వాళ్లే వాళ్లే ఆజాగాను అమ్ముకోవడం జరిగింది దీనికి జనసేన పార్టీ నాయకుడు నిలదీయగా అతనిపై వైయస్సార్ పార్టీ నాయకులు అతి దారుణంగా అతని కొట్టి గాయపరచడం జరిగిందని అతన్ని అతని కుటుంబ సభ్యుల్ని తీవ్రంగా కొట్టడం జరిగిందని అతని పరిస్థితి విషమంగా ఉంటే ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి మెరిగిన వైద్యం అందించడంజరిగిందని తెలిపారు. దీన్ని పీలేరు నియోజవర్గం జనసేన పార్టీ నాయకులు అదే విధంగా చిత్తూరు జిల్లా ఉమ్మడి జనసేన పార్టీ కార్యదర్శి కలప రవి మరియు పీలేరు మండల అధ్యక్షుడు మోహన్ కృష్ణ మరియు మండల ప్రధాన కార్యదర్శి గజేంద్ర మరియు హరీష్ మొదలగున నాయకులందరూ తీవ్రంగా ఖండించడం జరిగిందని ఇది ప్రజారాజ్యమా, రౌడీ రాజ్యమా అని ప్రశ్నించడం జరిగింది. మీ దుర్మార్గులు ఇంకా మీ ఆట సాగవు మీకు టైం దగ్గర పడిందని మూడే మూడు నెలలు తర్వాత మీపరిస్థితి ఇంకా దారుణంగా ఉంటుందని జనసేన పార్టీ నాయకులు అన్నారు.

సబ్‌ఎడిటర్ కావలెను

విశాలాంధ్ర జాతీయ దినపత్రిక తిరుపతి ఎడిషన్ కార్యాలయంలో పనిచేయుటకు సబ్‌ఎడిటర్ కావలెను. ఇతర పత్రికల్లో పనిచేసిన వారికి ప్రాధాన్యత ఇవ్వబడును.

డిగ్రీ ఉత్తీర్ణులైన వారు అర్హులు

సంప్రదించవలసిన చిరునామా

ఎడిషన్ మేనేజర్
విశాలాంధ్ర దినపత్రిక
9-91/5, దామినేడు, ఇందిరమ్మ గృహాలు ఎదురుగా, తిరుపతి రూరల్.
సెల్: 94909 52129

విశాలాంధ్ర

చిత్తూరు జిల్లా

మంత్రికి ఘన స్వాగతం పలికిన పాదిరిగుప్పం ప్రజలు

- ముగిసిన గడపగడప కార్యక్రమం

విశాలాంధ్ర-కార్వేటినగరం : స్వగ్రామమైన పాదిరికుప్పంలో ఆదివారం గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమం డిప్యూటీ సీఎం కళ్ళత్తూరు నారాయణస్వామికి గ్రామస్తులు అడుగడుగున పూల వర్షంతో స్వాగతం పలికారు. పాదిరికుప్పం అక్కడక్కడ డ్రైనేజీ కాలువలపై మూతలు ఏర్పాటు చేపట్టాలని,అలాగే ఇళ్ల పైన విద్యుత్ లైన్ లో తొలగించాలని విద్యుత్ ఏఈ రియాజును ఆదేశించారు. ఊతుకోట శ్రీనివాసులు క్రెన్ సహకారంతో మంత్రి నారాయణస్వామి, అయన కుమార్తె కృపాలక్ష్మి, ఎంపీపీ లతా బాలాజీ మండల కన్వీనర్ శేఖర్ రాజులకు గజమాలతో స్వాగతం పలికారు. అదేవిధంగా చరణ్,దాము,చిరంజీవులు ఆధ్వర్యంలో గజమాలలు వేసి పూల వర్షం కురిపించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ సీఎం జగన్మోహన్ రెడ్డి ప్రజల కోసం విద్య వైద్య రంగాలను అభివృద్ధి చేశారని పేర్కొన్నారు.జగన్మోహన్ రెడ్డి వ్యాధులందరూ చదువుకోవాలని నాడు- నేడు పాఠశాలల అభివృద్ధి చేశారని,ప్రతి ఒక్కరు ఆరోగ్యంగా ఉండాలని జగనన్న ఆరోగ్య సురక్ష పథకాన్ని ప్రవేశపెట్టారని గుర్తు చేశారు. అన్ని గ్రామాలలో సిమెంట్ రోడ్లు,ఆలాత్తురులో వెంకటేశ్వర స్వామి ఆలయాన్ని టీటీడీలో చేర్పించిన ఘనత సీఎం జగన్ రెడ్డికి దక్కుతుందన్నారు.అదేవిధంగా కార్వేటినగరంలో స్కంద పుష్కరణిలో నీరాలు మండపం ఏర్పాటు చేయడం జరిగిందని, కార్వేటినగరం,పెనుమూరు లో 50 పడకల ఆసుపత్రి మంజూరు చేసినట్లు పేర్కొన్నారు. మాజీ కన్వీనర్ కన్వీనర్ ధనంజయ వర్మ, మండల కో ఆప్షన్ మెంబర్ పట్నం ప్రభాకర్ రెడ్డి, మండల జెసిఎస్ కన్వీనర్ పురంధర్, సింగల్ విండో అధ్యక్షులు లోకనాథ్ రెడ్డి, మాజీ తుడ ప్లానింగ్ అధికారి కృష్ణారెడ్డి,వైసీపీ నాయకులు దాము,చిరంజీవి,వెంకటస్వామి, సుబ్రహ్మణ్యం, రాజారత్న, జయచంద్ర, జేజేలు రెడ్డి, ఏకాంబరం,శ్రీనివాసుల రెడ్డి, కృష్ణ యాదవ్, ధనశేఖర్ వర్మ , ఎంపీడీవో మోహము మురళి,తహసీల్దార్ రవికుమార్,ఏపీఎం విజయ్ కుమార్,తదితరులు పాల్గొన్నారు.

కళ్యాణ మహోత్సవ కార్యక్రమంలో ఎమ్మెల్యే

విశాలాంధ్ర-పలమనేరు : రూరల్ మండలంలోని ఎం కల్లాడు,గొల్లపల్లి గ్రామాలోని ఆదివారం జరిగిన శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవ కార్యక్రమానికి హాజరైనారు. అనంతరం ఎమ్మెల్యేకి పూర్ణకుంభంతో గ్రామస్తులు స్వాగతం పలికారు. అనంతరం దైవ దర్శనం చేసుకున్న పలమనేరు నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ వెంకటేగౌడ స్వామివారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట ఏఎంసీ చైర్మన్ హేమంత్ కుమార్ రెడ్డి, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ చెంగారెడ్డి, విశ్వనాథరెడ్డి, గజేంద్ర, అమర్నాథ్ రెడ్డి,నాయకులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

సాంకేతిక లోపమా లేక అధికారులు నిర్లక్ష్యమా?

విశాలాంధ్ర-గుడిపాల: గుడిపాల మండలంలోని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఏటీఎంలను ఈనెల రెండవ తేదీ అర్ధరాత్రి పగులగొట్టిన దుండగులు, విషయం తెలిసిందే అయినా ఆరు రోజులు పూర్తయిన ఇదివరకు అధికారులు దుండగులను గుర్తించటములో ఆలస్యము (వైఫల్యం) చెందారు, ఎన్నో రకాల సాంకేతికత ఉన్న ఈ కాలంలో అధికారుల నిర్లక్ష్యంతో దుండగులను పట్టుకోలేకపోతున్నారు, మండలంలో ఏటీఎం వినియోగదారులకు ఈ ఏటీఎం ఒక్కటే పెద్దదిక్కు, ఏటీఎం లేక వినియోగదారులు నానా తిప్పలు పడుతున్నారు ఇకనైనా అధికారులు వెంటనే స్పందించి ఏటీఎంని తెరవాలని అధికారులని కోరుకుంటున్నారు.

జాతీయ స్థాయి తెలుగు భాష పోటీలు

విశాలాంధ్ర-పలమనేరు : తెలుగు సాహిత్య సాంస్కృతిక సమితి 11వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని పాఠశాల స్థాయి విద్యార్థులకు జాతీయస్థాయిలో పోటీలు నిర్వహిస్తున్నట్లు సంస్థ అధ్యక్షులు పి. తులసినాదం నాయుడు ఒక ప్రకటనలో తెలిపారు. తెలుగు భాష ప్రత్యేకత అనే అంశం మీద వ్యాసరచన పోటీ 100కు పైగా పద్యాలు చెప్పగలిగిన పిల్లలకు పద్యాల పోటీ తెలుగు అక్షరాలను ఉపయోగించి చిత్రలేఖన పోటీ నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈనెల 20వ తేదీ లోపు వ్యాసాలను చిత్రాలను పిల్లలు చెప్పగలిగే పద్యాల మొదటి పదాలను రాసి పి. తులసి నాదం నాయుడు కళామందిరం సాయి గార్డెన్ సిటీ గంగవరం పలమనేరు చిత్తూరు జిల్లా చిరునామాకు ప్రభుత్వ తపాలా ద్వారా మాత్రమే పంపాలన్నారు. ప్రతి విభాగంలోను ప్రతిభ కనబరిచిన 15 మంది చొప్పున మొత్తం 45 మందికి ఈనెల 27వ తేదీ జరిగే సంస్థ వార్షికోత్సవంలో జ్ఞాపిక ప్రశంస పత్రం పుస్తక బహుమతులు అందిస్తామన్నారు.

బోయకొండ లో భక్తుల రద్దీ

విశాలాంధ్ర-చౌడేపల్లి: మండలంలోని ప్రముఖ శక్తి క్షేత్రమైన బోయకొండ గంగమ్మను దర్శించుకోవడానికి కర్ణాటక ఆంధ్ర తమిళనాడు రాష్ట్రాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు క్యూలైన్ నందు బారులు తీరారు ఆదివారం సెలవు రోజు కావడంతో స్కూల్ పిల్లలు మహిళలు వృద్ధ మహిళలు అధిక సంఖ్యలో బోయకొండ చేరుకున్నారు భక్తుల సౌకర్యార్థంగా ఈవో చంద్రమౌళి ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేసి త్రాగునీరు తీర్థప్రసాదాలు అందరికీ అందేలా సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు కర్ణాటకకు చెందిన భక్తులు ముడుపులు అమ్మవారికి చెల్లించారు ప్రత్యేక పుష్పాలతో అలంకరించారు ఈ కార్యక్రమంలో అర్చక సిబ్బంది గంగిరెడ్డి ప్రసాద్ కృష్ణప్ప సుధాకర్ బాబు దాము మరియు ఆలయ సిబ్బంది సుధాకర్ రెడ్డి సురేందర్ రెడ్డి రామనాథం కృష్ణారెడ్డి సురేంద్ర తాతయ్య తదితరులు పాల్గొన్నారు

రిటైర్డ్ ఉద్యోగుల రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు

గురు రాజారావుకు ఘన సన్మానం

విశాలాంధ్ర-పలమనేరు : రిటైర్డ్ ఉద్యోగుల సంఘాన్ని బలోపేతం చేసేందుకు వారి సమస్యలను పరిష్కరించేందుకు తన వంతు కృషి చేస్తానని రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు గురు రాజారావు జిల్లా అధ్యక్షులు చెంగారెడ్డి అన్నారు. స్థానిక ఎన్జీవో భవనంలో ఆదివారం పలమనేరు రిటైర్డ్ ఉద్యోగుల సంఘం, పలమనేరు పరిరక్షణ సమితి రసజ్ఞుల సమైక్య ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఇటీవల కాకినాడలో జరిగిన రాష్ట్రస్థాయి ఎన్నికల్లో రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులుగా విజయం సాధించిన గురు రాజారావుని దుశ్యాలువాతో పూలమాలతో ఘనంగా సన్మానించారు. ఆయనతో పాటు జిల్లా అధ్యక్షులుగా ఎన్నికైన చెంగారెడ్డిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో శ్రీపురం సీతారామయ్య, కృష్ణమూర్తి,గౌస్,నరసింహులు, సుబ్రహ్మణ్యం పిళ్ళై నారాయణ, దేవా, జ్ఞానేశ్వర్, నాగభూషణమ్మ, ఆర్ముగం, జానకిరామయ్య, గురు స్వామి నాయుడు, గౌడు, సుబ్రహ్మణ్యం, మస్తాన్, అక్బర్ బాషా,నాగభూషణం,భద్రమ్మ,సులోచన, సరస్వతమ్మ,లక్ష్మీదేవి, సాంబయ్య, ప్రభాకర్, బాబు నాయుడు, సోమశేఖర్,కేశవరెడ్డి, భాస్కరుడు,తదితరులు పాల్గొన్నారు.

మహిళపై చిరుత దాడి

-ప్రాణాలతో బయటపడ్డ మహిళ వంట చేస్తుండగా ఘటన

విశాలాంధ్ర-వెదురుకుప్పం: చిరుత దాడిలో ఓ మహిళ గాయపడి ఆసుపత్రి పాలైన ఘటన ఆదివారం జరిగింది.వివరాలకై వెళితే..మండలంలోని పచ్చికాపల్లం పరిధిలో ఎర్రగుంటపల్లి సమీపంలో శ్రీ లక్ష్మి శ్రీనివాస స్టోన్ క్రషర్ లో పనిచేస్తున్న నెల్లూరుకు చెందిన శైలజా(50) క్వారీ సమీపంలో మహిళ కాలకృత్యాలు నిమిత్తం వెళ్ళగా అక్కడే ఉన్న చిరుత ఆమెపై ఒక్కసారిగా దాడి చేసిందని స్థానికులు చెప్పారు. అంతలోనే ఆ మహిళ కేకలు వేయడంతో చేతిలో కాళ్లపై స్వల్పంగా గాయాలు చేసి వెళ్లినట్లు అక్కడ స్థానికులు చెబుతున్నారు. ఏది ఏమైనప్పటికీ చిరుత చేతిలో పడి ప్రాణాలతో మహిళ బయటపడిందని తెలుస్తోంది. గాయపడిన మహిళని చికిత్స నిమిత్తం తిరుపతి కి తరలించారు.సంఘటన స్థలానికి కర్వేటినగరం రేంజ్ ఆఫీసర్ వెంకట సుబ్బయ్య చేరుకుని పరిశీలించారు. చుట్టుపక్కల ప్రాంతాలవారు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.ఏదిఏమైనా పచ్చికాపల్లం పరిసర ప్రజలు బయాందోళనలు చెందుతున్నారు.

10న డివిజన్ స్థాయిలో వర్క్ షాప్ లు

విశాలాంధ్ర -చిత్తూరు: సుస్థిర అభివృద్ధి లక్ష్యాల సాధన పై ఈనెల పదో తేదీన జిల్లాలోని డివిజన్ స్థాయిలో వర్క్ షాపులను అధికారులు నిర్వహించనున్నారు . సుస్థిర అభివృద్ధి లక్ష్యాల సాధనలో భాగంగా ఈ వర్క్ షాప్ లు నిర్వహించనున్నారు . ఇందులో భాగంగా అభివృద్ధి లక్ష్యాల సాధనకు డివిజనల్ లెవెల్ మానిటరింగ్ కమిటీ , మండల లెవెల్ మానిటరింగ్ కమిటీ మండల స్థాయి అధికారులకు అవసరమైన శిక్షణ ఇవ్వనున్నారు. ఈ నెల 10 న ఉ.10 గంటలకు పలమనేరు డివిజన్ వారికి మదర్ థెరిసా ఇంజనీరింగ్ కాలేజ్ పలమనేరు నందు, కుప్పం డివిజన్ కు సంబంధించి మ.2.30 గంటలకు కుప్పం ఎంపీడీ ఓ ఆఫీస్ నందు జరుగు శిక్షణాకార్యక్రమాలకు జడ్పీ సీఈఓ ఇన్చార్జిగా, నగరి డివిజన్ కు సంబంధించి నగరి వెలుగు ఆఫీస్ నందు ఉ.10 గంటలకు, చిత్తూరు డివిజన్ కు సంబంధించి జడ్పీ మీటింగ్ సమావేశం మందిరం నందు మ.2.30 గం.లకు నిర్వహించే వర్క్ షాప్ కు డిపిఓ ఇన్చార్జి గా ఉండి శిక్షణకార్యక్రమాలను నిర్వహించాలని జిల్లా అనంత అధికారులు ఆదేశాలు జారీ చేశారు. డివిజనల్ లెవెల్ మానిటరింగ్ కమిటీ కి డి ఎల్ డిఓ చైర్మన్గా, డివిజన్ స్థాయిలోనిసంబంధితశాఖలఅధికారులు సభ్యులుగా కొనసాగ నున్నారు .మండల స్థాయి డేటా వాలిడేషన్ కమిటీకి ఎంపీడీఓ చైర్మన్ గా మండల స్థాయి లోని సంబంధితఅధికారులు సభ్యులుగా ఉంటారు. పరిసరాల పరిశుభ్రత లో భాగంగా గ్రామాలలో చెత్త దిబ్బలు, అపరిశుభ్ర పరిసరాలు నీటి నిల్వ ప్రదేశాలను గుర్తించిన ఏఎన్ఎంలు జగనన్న స్వచ్ఛ సంకల్పం సంబంధిత యాప్ నందు అప్లోడ్ చేసిన ప్రాంతాలను పంచాయతీ సెక్రటరీ లు శానిటేషన్ చేసే ప్రక్రియ ను పకడ్బందీ చేసే విధంగా చర్యలు చేపట్టాలని అధికారులు ఆదేశాలు జారీ చేశారు.

తెప్పలుపై వైభవంగా గణనాధుని విహారం

విశాలాంధ్ర-ఐరాల: కాణిపాకం స్వయంభు శ్రీ వరసిద్ధి వినాయక స్వామి వారి దేవస్థానంలో జరుగుతున్న వార్షిక బ్రహ్మోత్సవాలలో ప్రత్యేక ఉత్సవాలలో భాగంగా చివరి రోజైన ఆదివారం స్వామివారి తెప్పోత్సవం కన్నుల పండుగగా నిర్వహించారు. ఈ తెప్పోత్సవానికి కాకర్ల వారి పల్లెకి చెందిన గాలి పుండరీక నాయుడు. ఆర్ .శేషాద్రి నాయుడు అండ్ బ్రదర్స్. సి దామోదర్ నాయుడు.అడపగుండ్లపల్లి కి చెందిన జి హనుమంత నాయుడు, చిన్నకాంపల్లికి చెందిన జి దామోదర్ నాయుడు, ఉత్తర బ్రాహ్మణపల్లి కి చెందిన జి రామచంద్ర నాయుడు, బొమ్మసముద్రానికి చెందిన లంకి పల్లె మోహన్ బాబులు, ఉభయదారుగా వ్యవహరించారు. ఈ సందర్భంగా పగలు స్వామివారి మూల విరాట్ కు వివిధ రకాల సుగంధ పరిమళ ద్రవ్యాలతో అభిషేకించారు .అనంతరం స్వామివారి కి ప్రత్యేక పూజలు నిర్వహించారు తరువాత భక్తులకు స్వామివారి తీర్థప్రసాదాలు పంచామృతం పంచిపెట్టారు. అంతేకాకుండా గర్భాలయం. అంతర ఆలయం. అర్ధ మండపం. మూషిక మండపం. పనివేటి మండపం. సుబుద మండపం. శ్రీ వీరాంజనేయ స్వామి ఆలయం. నవగ్రహాలయం. వంటి ప్రదేశాలలో వివిధ రకాల పరిమళ పుష్పాలతో. అరటి బోధలు. మామిడి తోరణాలు. రంగురంగుల విద్యుత్ దీపాలతో సర్వాంగ సుందరంగా అలంకరించారు. అలాగే రకరకాల పరిమళ పుష్పాలతో రంగురంగుల విద్యుత్ దీపాలతో శోభాయమానంగా అలంకరించిన తెప్పోత్సవం పై స్వామివారి ఉత్సవమూర్తులను స్వామి వారి పవిత్ర పుష్కరిణిలో ప్రదక్షణ చేయించారు. తెప్పల పైకి పరిమితమైన సంఖ్యలో ఉభయదారులు అర్చకులను అనుమతించారు. భక్తులకు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా భారీ పోలీసు బందోబస్తు నిర్వహించారు. ఈ కార్యక్రమంలోఆలయ ఈఓ. వెంకటేశు ఆలయ ట్రస్టుబోర్డు తాజా మాజీ చైర్మెన్ ఎ. మోహన్ రెడ్డి ఈఈ వెంకట నారాయణ, ఏఈవోలు విద్యాసాగర్ రెడ్డి, రవీంద్రబాబు, ఎస్వీ కృష్ణా రెడ్డి,హేమమాలిని, హరిమాధవరెడ్డి, సూపర్ డెంట్లు, కోదండపాణి, వాసు,శ్రీనివాసులు, టెంపుల్ ఇన్ స్పెక్టర్లు ,బాబు, సురేష్ లు తో పాటు ఆలయ అర్చకులు, . రాఘవేంద్ర స్వామి. గణేష్ గురుకుల్. సోమశేఖర గురుకుల్. హరీష్ స్వామి. శ్రీనివాసాచార్యులు. ఉన్ని కృష్ణ గురుకుల్. వేద పండితులు. ఆలయ సిబ్బందితోపాటు వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చిన భక్తులు పాల్గొన్నారు.

విద్యార్థులను తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకం

అపుస్మా ఆధ్వర్యంలో తుడా చైర్మన్ మోహిత్ రెడ్డిచే ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానం

విశాలాంధ్ర -తిరుపతి రూరల్ : దేశ భవితకు ఆశా కిరణాలైన విద్యార్థులను తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమని తుడా చైర్మన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి అన్నారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అన్ ఎయిడెడ్ స్కూల్స్ మేనేజ్మెంట్ అసోసియేషన్ (అపుస్మా) ఆధ్వర్యంలో ప్రైవేట్ పాఠశాలలో పనిచేస్తున్న ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మాన సభ నిర్వహించారు. ఆదివారం ఇందుకు స్థానిక న్యూ బాలాజీ కాలనీలోని మేక్ మై బేబీ జీనియస్ (ఎంఎంబిజి) స్కూల్ వేదికైంది.ముఖ్య అతిథిగా తుడా చైర్మన్ మోహిత్ రెడ్డి హాజరయ్యారు. జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మోహిత్ రెడ్డి మాట్లాడుతూ చంద్రగిరి నియోజకవర్గంలో ఇప్పటి వరకు ప్రభుత్వ పాఠశాలలో పనిచేసిన చేస్తున్న దాదాపు 1600 మంది ఉత్తమ ఉపాధ్యాయులను ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి సన్మానించి గౌరవించడం ఆనవాయితీగా వస్తోందని గుర్తు చేశారు. అపుస్మా ఆధ్వర్యంలో ప్రైవేట్ పాఠశాలల్లో పనిచేస్తున్న ఉత్తమ ఉపాధ్యాయులను సన్మానించడాన్ని అభినందించారు. వచ్చే ఏడాది నుంచి ప్రభుత్వ ఉపాధ్యాయులతో పాటు ప్రైవేట్ పాఠశాలలో పనిచేస్తున్న ఉత్తమ ఉపాధ్యాయులను సన్మానిస్తామని వెల్లడించారు. ప్రైవేట్ పాఠశాలలు యాజమాన్యం తమ సంస్థ ఉత్తమంగా రాణించాలని తీవ్రంగా కృషి చేస్తున్నారన్నారు. అంతిమంగా ప్రభుత్వం విద్యాసంస్థ అయినా, ప్రైవేట్ విద్యాసంస్థ అయినా విద్యార్థులను తరగతి గదిలో తీర్చిదిద్దేందుకు సంకల్పించాలన్నారు. అనంతరం తిరుపతి జిల్లా విద్యాశాఖ అధికారి శేఖర్ మాట్లాడుతూ జిల్లాలో ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలు తనకు రెండు కళ్ళు లాంటివన్నారు. ప్రభుత్వ పాఠశాలలకు ఏ విధమైన నియమ నిబంధనలు ఉన్నాయో అదే తరహాలో ప్రైవేటు పాఠశాలలో కూడా వర్తించేలా నిరంతర కృషి జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో అపుస్మా నేతలు డాక్టర్ ఎన్.విశ్వనాథరెడ్డి, రవీంద్రనాథ్ రెడ్డి,కె. ఎస్ .వాసు, ఓ.వెంకట రమణ రెడ్డి,రెడ్డి శ్రీధర్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, ఎం సుబ్బారెడ్డి, భాస్కర్ రాజు జనార్దన్ రెడ్డి, హరనాథ్ శర్మ తదితరులు వారి వారి అభిప్రాయాలను వెల్లడించారు. అసోసియేషన్ ఏర్పడిన నాటినుండి ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాల సమస్యలను పరిష్కరించడంలో పాటు ప్రధాన సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తున్న విషయాన్ని గుర్తు చేశారు. అలాగే అసోసియేషన్ బలోపేతం చేయడంతో పాటు అసోసియేషన్ ఆధ్వర్యంలో చేస్తున్న పలు సేవా కార్యక్రమాలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ నేతలు సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ముఖ్యమంత్రికి మద్యాభిషేకం

విశాఖలో బీసీవై పార్టీ ఆధ్వర్యంలో మహిళల వినూత్న నిరసన

విశాలాంధ్ర-పుంగనూరు: ముఖ్యమంత్రి వైఎస్ జగన్ చరిత్ర సృష్టించారు. అత్యంత అరుదైన ఘనత సాధించారు. మహిళల చేత మద్యంతో అభిషేకం అందుకున్నారు.రాష్ట్రంలోనే కాక భారతదేశంలో ఏ రాష్ట్రంలో ముఖ్యమంత్రికి ఇప్పటి వరకూ జరగని అరుదైన సత్కారం ముఖ్యమంత్రి వైఎస్ జగన్ కు దక్కింది. మద్యంతో జగన్ చిత్రపటానికి అభిషేకం నిర్వహించి వినూత్న రీతిలో భారత చైతన్య యువజన (బీసీవై) పార్టీ ఆధ్వర్యంలో విశాఖ మహిళలు నిరసన తెలియజేశారు. రాష్ట్రంలో మద్యం నిషేధం అమలు చేస్తామంటూ హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన సీఎం జగన్ .. ఆ హామీని తుంగలో తొక్కి ప్రభుత్వం ద్వారా మద్యం వ్యాపారం చేస్తూ రకరకాల చీప్ మద్యం బ్రాండ్ లను మార్కెట్ కు పరిచయం చేశారు. ఈ ఏడాది విజయ దశమి పర్వదిన మూహూర్తంగా సీఎం జగన్ విశాఖకు తన మకాం మార్చి పరిపాలన ప్రారంభించేందుకు నిర్ణయించుకున్నారు.త్వరలో విశాఖకు సీఎం జగన్ విచ్చేస్తున్న నేపథ్యంలో బీసీవై పార్టీ మహిళా విభాగం ఆధ్వర్యంలో ఇవేళ విశాఖ ఆర్కే బీచ్ రోడ్డు లో పెద్ద సంఖ్యలో ప్లకార్డులతో నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. "బూమ్ బూమ్ బ్రాండుల సృష్టికర్త.. రుషికొండని మింగిన అనకొండ.. చీప్ బ్రాండ్ల రూపకర్త.. జగనొస్తున్నాడు జాగ్రత్త" అంటూ విశాఖ వాసులను హెచ్చరిస్తూ నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. సీఎం జగన్ చిత్రపటానికి మద్యంతో అభిషేకం నిర్వహించారు. మద్య నిషేదం అంటూ బూటకపు హామీ ఇచ్చి, అధికారంలోకి వచ్చిన తర్వాత రకరకాల నాశిరకం బ్రాండ్ లను తీసుకువచ్చి విక్రయిస్తున్నందున ఈ రకంగా వినూత్న రీతిలో నిరసన కార్యక్రమాన్ని చేపట్టినట్లు బీసీవై మహిళా నేతలు తెలిపారు.

అరుదైన చరిత్ర..!

దేశ చరిత్రలో ఇది ఓ అరుదైన నిరసనగా పేర్కొనవచ్చు. ఇంత వరకూ ఏ రాజకీయ పార్టీ ఈ విధంగా ముఖ్యమంత్రి చిత్రపటానికి మద్యాభిషేకం చేసి నిరసన వ్యక్తం చేసిన దాఖలాలు లేవు. దీంతో బీసీవై పార్టీ మహిళా విభాగం చేపట్టిన ఈ వినూత్న నిరసన కార్యక్రమం హైలెట్ అయ్యింది. ఈ నిరసన కార్యక్రమానికి సంబంధించి ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. రాష్ట్ర వ్యాప్తంగా నిమిషాల్లో వీడియోలు, ఫోటోలు చేరిపోవడం తో ఈ పార్టీ కార్యక్రమాలు ఇప్పుడు హల్చల్ చేస్తున్నాయి.. విశాఖ సహా, రాష్ట్రంలోని రాజకీయ, తటస్థ వర్గాలు కూడా ఈ కార్యక్రమాన్ని స్వాగతిస్తున్నాయి.

షాదీ మహల్ కు సీసీ రోడ్లు ప్రారంభం

విశాలాంధ్ర-పీలేరు:-షాదీ మహల్ కు సీసీ రోడ్లు పీలేరు పంచాయతీ సర్పంచ్ జీనత్ షఫీ చేతుల మీదుగా ప్రారంభించడం జరిగిందని పీలేరు ముస్లిం నాయకులు రియల్టర్ మోదీన్ బాషా,ఆర్.కె. సూపర్ మార్కెట్ నిర్వాహకులు రఫీ తెలిపారు. ఈ సందర్భంగా జడ్పీ కో ఆప్షన్ షఫీ మరియు పీలేరు సర్పంచ్ షేక్ జీనత్ షఫీ మాట్లాడుతు వార్డ్ మెంబర్లు పూజా కార్యక్రమంతో సీసీ రోడ్లు ప్రారంభించడం జరిగింది.పీలేరు పంచాయితీ తిరుపతి రోడ్డు నందు షాదీ మహల్ నిర్మించడానికి రెండు కోట్లపై విలువచేసే స్థలం కేటాయించగా షాదీ మహల్ కు వెళ్లే దారికి 30 లక్షల రూపాయలు జడ్పీ నిధులతో సుమారు 500 మీటర్లు సిసి రోడ్లు మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి(పెద్దాయన) ఎంపీ పెద్దిరెడ్డి వెంకట మిధున రెడ్డి,పీలేరు శాసనసభ్యులు చింతల రామచంద్ర రెడ్డి ఉమ్మడి జిల్లాల జడ్పీ చైర్మన్ శ్రీనివాసులు రెడ్డి, సీఈఓ ప్రభాకర్ రెడ్డి వీరి సహకారంతో సీసీ రోడ్లు ప్రారంభించారు.

ఎంపీటీసినీ పరామర్శించిన జ్ఞానేందర్ రెడ్డి

విశాలాంధ్ర-కార్వేటినగరం : మండలంలోని ఆలత్తూరు ఎంపిటిసి దేవిప్రియ తండ్రి చక్రపాణి రెడ్డి శుభస్వీకరణ కార్యక్రమంలో ఆదివారం మాజీ ఎంపి ప్రభుత్వ విదేశీ వ్యవహారాల సలహాదారులు జ్ఞానేందర్ రెడ్డి పరామర్శించారు. అయనతో జిల్లా టెలికం సలహా మండలి సభ్యులు బండి జగదీశ్ రెడ్డి,వైసీపీ నాయకులు నూక తోటి రాజేష్, లకోసాధికారి ధనంజయ రెడ్డి,భాను ప్రకాష్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

చిన్నపిల్లలకు భగవద్గీత పారాయణం

విశాలాంధ్ర-పలమనేరు : పలమనేరు పట్టనంలోని బసవన్నగుడిలో గత రెండు సంవత్సరాల నుండి ప్రతి ఆదివారం భగద్గీతను శివప్రకాష్ కుమార్తెలు పల్లవి,తేజస్వి స్వఛందంగా భగద్గీతను చిన్న పిల్లలకు నేర్పిస్తు గీతా పారయణం చేయించడం సంస్కృతి సాంప్రదాయల విలువలను వివరిండం ఇటు వంటి భగవత్ కార్యక్రమం చేస్తున్న సోదరి మణులగురించి వినితెలుసుకొని చిన్మయమిషన్ మాతజీ కూడ భగవద్గీతను పిల్లలకు పెద్దలకు భక్తులకు శులభంగా బోధించారు. అలాగే శివప్రకాష్ కుటుంబం అంతా భగద్గీత కారక్రమాన్ని ఒకయజ్ఞంలా చేపట్టటం మనేది చాల చాల గొప్ప విషయమని శివప్రకాష్ గారి కుమార్తెల ను అభినందించి ఆశీర్వదించారు. అలాగే యోగ గురు నందగోపాల్ సేవాకార్యకర్త మధుమోహన్ రావ్ మాతజీ గారికి శాలువ కప్పిఘనంగా సన్మానించి మాతజీ గారి ఆశీస్సులు తీసుకున్నారు.

శాంతమ్మకు ఘన సన్మానం



విశాలాంధ్ర-పలమనేరు : స్థానిక లక్షీనగర్ లో ఉన్న లేట్ క్రిష్ణయ్య ఫ్లేగ్ డిపార్ట్మెంట్ పనిచేస్తున్న ఆయనను రసజ్ఞుల సమైక్య సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న ఆయన అందిస్తున్న సహాయ సహకారం మరువలేనిదని ఈసందర్భంగా ఆయన గుర్తు చేసుకుంటూ వారి సతీమణి శాంతమ్మ ఇంటి వద్దకు వెళ్ళి పలకరించి యోగా క్షేమాలను అడిగి తెలుసుకుని ఆమెకు చీర పండ్లు ఇచ్చి ఆరోగ్యంగా ఆనందంగా ప్రశాంతంగా జీవించాలని శ్రీపురం సీతారామయ్య ఆశీర్వదించారు. ఈ కాలానికి కూడ గుర్తుంచుకొని మమ్మల్ని పలకరించడమంటే చాలా గొప్ప విషయం అని ఆమె తెలిపారు. మా కుటుంబమంతా చాలా సంతోష పడ్డారు. ఈ సందర్భంగా సామాజిక సేవాకార్యకర్త మధుమోహరావ్ కూడ సామాజిక సేవా కార్యక్రమాలు తన తండ్రి వలే చేయడం అభినందనీయమన్నారు.

కనకదుర్గమ్మ దేవస్థానం తరుపున

వినాయక స్వామికి పట్టు వస్త్రాలు సమర్పణ

విశాలాంధ్ర-ఐరాల: స్వయంభు వరసిద్ది వినాయక స్వామి దేవస్థానం నందు జరుగు చివరి రోజు తెప్పోత్సవాలు బ్రహ్మోత్సవాలలో భాగంగా ఆదివారం ఇంద్ర కీలాద్రి కనకదుర్గ అమ్మవారి దేవస్థానం విజయవాడ ఆలయచైర్మన్ రాంబాబు, ప్రధాన అర్చకులు దుర్గాప్రసాద్, ఏఈఓ రమేష్ మరియు పాలక మండలి సభ్యులు పట్టు వస్త్రాలు సమర్పించారు. వీరిని ఆలయ ఈవో ఏ. వెంకటేశు, తాజా మాజీ చైర్మన్ ఏ. మోహన్ రెడ్డి స్వాగతం పలికి స్వామివారి ప్రత్యేక దర్శనం కల్పించి, స్వామివారి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో కాణిపాకం ఆలయ ఏఈఓ ఎస్ వి కృష్ణారెడ్డి, పర్యవేక్షకులు కోదండపాణి, టెంపుల్ ఇన్స్పెక్టర్లు బాబు, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

శ్రీవారి పాదాలకు ప్రత్యేక పూజలు

విశాలాంధ్ర - చిత్తూరు: చిత్తూరు రూరల్ మండలం తాళం బేడు గ్రామ సమీపంలోని గోవిందరాజుల స్వామి గుట్టపై వెలసిన శ్రీవారి పాదాలకు పెరటాసి నెలలో ప్రత్యేక పూజలో నిర్వహిస్తున్నారు. ఇటీవల గోవిందరాజు స్వామి గుట్టపై శ్రీవారి పాదం వెలుగు చూసిన సంగతి తెలిసింది. ఈ నేపథ్యంలో గత కొద్దిరోజులుగా ఈ శ్రీవారి పాదాలకు స్థానికులు ప్రత్యేక పూజలు అభిషేకలు నిర్వహిస్తున్నారు. ఇటీవల టిటిడి అధికారుల సైతం ఈ ప్రాంతాన్ని సందర్శించారు. పెరటాసి నెల కావడం ఆదివారం భారీ సంఖ్యలో భక్తులు తరలివచ్చి శ్రీవారి పాదాలకు ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించారు. జడ్పీ సీఈఓ ప్రభాకర్ రెడ్డి కుటుంబ సమేతంగా ఆదివారం శ్రీవారి పాదాలకు సంప్రదాయబద్ధంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు.

జనరల్ నోటీసు

ఇందుమూలంగా తెలియజేయడమేమనగా నా యొక్క క్లయంట్ గారు నగరి మండలం, నగరి మున్సిపాలిటీలో కాపురముండు మా తాతగారు అయిన పి. శ్రీనివాసుల నాయుడు గారి మనవడు మిథిలేష్ అను వారికి క్రింది కనిన షెడ్యూలు ఆస్తి ఆయన యొక్క స్వాధీన అనుభవంలో యున్నది. సదరు ఆస్తులపై బ్యాంకు వారు ఎవరికైన లోను మంజూరు చేసిన అది చట్టరీత్యా నేరము. ఇలాంటి ఋణము ఇచ్చిన, పొందిన వారిపై సివల్ మరియు క్రిమినల్ క్రింద చట్టరీత్యా చర్య తీసుకోబడును. 1.251/3బి, పూరవిస్తీర్ణం 7.14లో మిగిలివుండు 1.40 సెంట్లు

ఎన్. మహదేవన్, M.A., L.L.B.,
అడ్వకేట్, డి.నెం. 8/138, ప్రకాశం రోడ్డు,
నగరి - 517590, చిత్తూరు జిల్లా,
ఆంధ్రప్రదేశ్, సెల్ : 9440081440

విశాలాంధ్ర
తిరుపతి జిల్లా

శ్రీకాళహస్తి ఆర్డీవో కేఎస్ రామారావు బదిలీ
కనకదుర్గ ఆలయ ఈవోగా నియామకం

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: తిరుపతి జిల్లా శ్రీకాళహస్తి ఆర్డీవో కేఎస్ రామారావును బదిలీ చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఆదివారం ఉత్తర్వులు జారీ చేసింది. రెవిన్యూ శాఖ నుంచి దేవదాయశాఖకు పంపుతూ విజయవాడ కనకదుర్గ ఆలయ కార్య నిర్వహణాధికారిగా నియమించింది. ఈ ఉత్తర్వులు తక్షణమే అమల్లోకి వస్తాయని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జవహర్ రెడ్డి పేర్కొన్నారు. కేఎస్ రామారావు ఆర్డీవోగా మంచి పేరు తెచ్చుకుని ప్రజల మన్ననలు పొందారు. గతంలో ఈయనకు శ్రీశైలం భ్రమరాంబికా మల్లిఖార్జునస్వామి ఆలయ ఈవోగా పని చేసిన అనుభవం ఉంది.

సూళ్లూరుపేటలో స్పేస్ వాల్క్

విశాలాంధ్ర- సూళ్లూరు పేట: భారత అంతరిక్ష పరిశోధన సంస్థ సతీష్ ధావన్ స్పేస్ సెంటర్ దేశ వ్యాప్తముగా నిర్వహిస్తున్న ప్రపంచ అంతరిక్ష వారోత్సవాలలో భాగంగా స్పేస్ వాల్క్ నిర్వహించారు, ఆదివారం సూళ్లూరు పేట లోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణం నుండి కాలనీ వరకు జరిగిన స్పేస్ వాల్క్‌ను షార్ డైరెక్టర్ రాజరాజన్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భముగా షార్ డైరెక్టర్ మాట్లాడుతూ సైన్సు పరంగా అంతరిక్ష పరిశోదల ద్వారా మనం సాధిస్తున్న ప్రగతిని గురించి అందరికి తెలియజేయడమే ఈ స్పేస్ వాల్క్ ముఖ్య ఉద్దేశమని అన్నారు. ఈ స్పేస్ వాల్క్ ర్యాలీ లో పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొని భారతమాతకు జై అంటూ, ఇస్రోకు జై జై అంటూ నినాదాలు చేస్తూ అందరి దృష్టిని ఆకర్షించారు, ఈ ర్యాలీ లో ఇస్రో అధికారులు ప్రదర్శనకు ఉంచిన రాకెట్ నమూనాలలొ భవిషత్ మానవ సహిత ప్రయోగ రాకెట్ నమూనా ప్రధాన ఆకర్షణగా నిలిచింది. ఈ కార్యక్రమంలో షార్ గ్రూప్ డైరెక్టర్ గోపికృష్ణ సూళ్లూరుపేట ప్రోగ్రాం చైర్మన్ సంబు ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

మంత్రి మేరుగ నాగార్జునకు ఘన స్వాగతం

విశాలాంధ్ర-తిరుపతి క్రైమ్ : ఆంధ్రప్రదేశ్ సాంఘిక సంక్షేమ మంత్రివర్యులు డాక్టర్ మెరుగు నాగార్జున ఆదివారం తిరుపతి విచ్చేసిన సందర్భంగా తిరుపతి జిల్లా ఒలంపిక్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ వై ప్రవీణ్ పుష్పగుచ్చని బహకరించి సాదరంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా 15వ తేదీ జరగబోయే మొట్టమొదటి కరాటే రాష్ట్ర పోటీలకి మంత్రివర్యులు ఆహ్వానించారు ఈ కార్యక్రమంలో కరాటే మాస్టర్ రత్నకుమార్ వెంకటేశ్వర్లు మరియు జీవరత్నం రెడ్డి పాల్గొన్నారు.

సంస్కృతి సాంప్రదాయాలతో హిందూ మతాన్ని కాపాడుకోవాలి
వైభవంగా శౌర్య జాగారణ యాత్ర

విశాలాంధ్ర-చంద్రగిరి: హిందూ మతాన్ని సంస్కృతి సాంప్రదాయాలను కాపాడు కోవాల్సిన బాధ్యత మన అందరిపై ఉందని, అందుకోసం విశ్వహిందూ పరిషత్ బజరంగ్దళ్ ఆధ్వర్యంలో శౌర్య జాగరణ యాత్ర దేశవ్యాప్తంగా గత నెల 30 తేది నుంచి ఈ నెల 14 తేది వరకు నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా శౌర్య జాగరణ యాత్ర చంద్రగిరి మండలంలో ఆదివారం విశ్వహిందూ పరిషత్ చంద్రగిరి ప్రక్కన ఆధ్వర్యంలో చంద్రగిరి ప్రకండలో పెరుమాళ్ళపల్లి గ్రామంలో శౌర్య జాగరణ యాత్ర విశ్వహిందూ పరిషత్ జిల్లా సహ కారదర్శి రమాదేవి ప్రారంభించారు. అనంతరం లక్ష్మీనారాయణ స్వామి ఆలయంలో ప్రత్యేకంగా పూజలు నిర్వహించారు. తిరుమల పల్లి గ్రామం నుంచి తొండవాడ, పాత శానంబట్ల, కొత్త శానంబట్ల, పిచ్చినాయుడు పల్లి, మతంపల్లి, రాయల్ పురం, చంద్రగిరిలోని పలు వీధుల్లో శౌర్య జాగరణ యాత్ర నిర్వహించారు. యాత్రలో హిందూ సంస్కృతి సంప్రదాయాలకు, ఇందు మతాన్ని కాపాడేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. శౌర్య జాగరణ యాత్రకు గ్రామాలలో మంగళ హారతులతో స్వాగతం పలికారు. బజరంగ్దళ్ యువకులు భారీ స్కూటర్ ర్యాలీ నిర్వహించారు. శౌర్య జాగరణ యాత్ర తిరుపతి జిల్లా పరిధిలోని చంద్రగిరిలో ముగింపు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ ముగింపు కార్యక్రమానికి తిరుపతి జిల్లా విశ్వహిందూ పరిషత్ నాయకులు పెద్ద సంఖ్యలో విచ్చేశారు. చంద్రగిరి అంబేద్కర్ విగ్రహం వద్ద ముగింపు కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో బజరంగ్‌దళ్ జిల్లా కన్వీనర్ విష్ణు ప్రతీక్, జిల్లా విహెచ్పి కోశాధికారి నాగరాజ శర్మ, చంద్ర గిరి ప్రఖండ అధ్యక్షులు జగదీష్, ఉపాధ్యక్షురాలు విజయలక్ష్మి, కార్యదర్శి జయ చంద్ర, బజరంగ్దళ్ నాయకులు, బిజెపి నాయకులు సుబ్రహ్మణ్యం యాదవ్, వెంకట ముని, దొరస్వామి, బజరంగ్దళ్ ప్రముఖులు, విహెచ్పి నాయకులు స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

రోజా మహిళా లోకానికే మాయని మచ్చ
-టీడీపీ మహిళా నేత చక్రాల ఉష

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: రాష్ట్ర మంత్రి ఆర్ కే రోజా మహిళా లోకానికే మాయని మచ్చని తిరుపతి పార్లమెంటు తెలుగు మహిళ అధ్యక్షురాలు చక్రాల ఉష అన్నారు. ఈ మేరకు ఆమె ఆదివారం ఒక ప్రకటన విడుదల చేశారు. మంత్రి ఆర్ కే రోజాను మాజీ మంత్రి బందారు సత్యనారాయణ అసభ్యంగా మాట్లాడారని ఆమె దొంగ ఏడుపులు ఏడుస్తోందన్నారు. ఈమెకు సినీ మహిళా నటులు శ్రీరెడ్డి, కవిత, కుష్బూ, రాధిక, రమ్యకృష్ణ, పార్లమెంట్ సభ్యురాలు నవనీత్ కోర్ అండగా ప్రకటనలు ఇచ్చారన్నారు. వీరిని తాను తప్పుగా మాట్లాడటం లేదన్నారు. మహిళలుగా వీరు ఓ మహిళకు మద్దతు ఇవ్వడంలో తప్పులేదన్నారు. అయితే మంత్రి రోజా గతంలో టీడీపీ వారిని గురించి మాట్లాడిన అసభ్యకర మాటలు వీరు గుర్తు తెచ్చుకుంటే బాగుంటుదన్నారు. రాజకీయాలతో సంబంధం లేని నారా భువనేశ్వరి, నారా బ్రాహ్మణిని గురించి రోజా అసభ్యకరంగా మాట్లాడినపుడు వీరంతా ఏమయ్యారని చక్రాల ఉష ప్రశ్నించారు. రోజా మంత్రిగా ఉన్నప్పటికీ తన స్థాయిని మరచి మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, తెలుగుదేశం జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్, టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు అచ్చెన్నాయుడును హేళన చేస్తూ పరుష పదజాలంతో మాట్లాడినపుడు వీరు ఎందుకు స్పందించ లేదన్నారు. మాజీ మంత్రి బండారు సత్యనారాయణకు కడుపు కాలి ఆవేదనతో రోజాను విమర్శించారే తప్ప వేరే ఉద్దేశ్యం లేదన్నారు. రోజా తన నోరును అదుపులో పెట్టుకుంటే ఇతరులు కూడా ఆమెను విమర్శించరని చక్రాల ఉష అభిప్రాయపడ్డారు. రోజాకు మద్దతుగా మాట్లాడేటపుడు ఎవరు ఎలాంటి వారో గుర్తుంచుకుటే బాగుంటుందని చక్రాల ఉష హితవు పలికారు. రోజా తీరు కారణంగానే ఆమెపై విమర్శలు వస్తున్నాయన్నారు. భవిష్యత్తులోనైనా రోజా తన తీరు మార్చుకోవాలని చక్రాల ఉష సూచించారు.

జగన్ చెరలో ప్రజాస్వామ్యం: టీడీపీ నేతల ఆరోపణ

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: జగన్ చెరలో చిక్కుకుని ప్రజాస్వామ్యం ఖూనీ అవుతోందంటూ టీడీపీ నాయకులు మండిపడ్డారు. జగన్ ప్రభుత్వం అవలంభిస్తున్న నియంతృత్వ, నిరంకుశ ధోరణి వలనే ప్రజాస్వామ్యానికి ఈ గతి పట్టిందంటూ ధ్వజమెత్తారు. మాజీ ముఖ్యమంత్రి, టీడీపీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు అరెస్టును ఖండిస్తూ రిలే నిరాహార దీక్ష కార్యక్రమంలో భాగంగా శ్రీకాళహస్తి పట్టణంలోని ఎన్టీఆర్ భవన్ లో ఆదివారం ఆ పార్టీ నాయకులు వినూత్న రీతిలో నిరసన తెలిపారు. రాజమండ్రి కేంద్ర కారాగారం నమూనాను ప్రతిష్టించి, అందులో బంధింప బడ్డ రిమాండ్ ఖైదీలుగా తమ నిరసన తెలియజేశారు. తనపై కేసులున్నాయి. ఖైదీ నెంబర్ ఉంది. మరి చంద్రబాబుకు కూడా కేసులు, ఖైదీ నెంబర్ ఎందుకు ఉండకూడదన్న రాజకీయ దురుద్దేశంతో జగన్ పోలీస్ వ్యవస్థని అడ్డుపెట్టుకొని బాబుని అన్యాయంగా జైల్లో పెట్టించారని వాపోయారు. ఈ కేసులో బాబుకు వ్యతిరేకంగా ఎలాంటి ఆధారాలు లేకున్నా కాలయాపన చేస్తూ టీడీపీని దెబ్బతీసే కుట్ర చేస్తున్నాడని ధ్వజమెత్తారు. ఎవరెన్ని కుట్రలు చేసినా చంద్రబాబు మచ్చలేని చంద్రుడిలా బయటకు వస్తారంటూ ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గాలి చలపతి నాయుడు, రెడ్డివారి గురవారెడ్డి, దశరధాచారి, విజయ్ కుమార్ నాయుడు, కాసరం రమేష్, చెంచయ్య నాయుడు, మునిరాజా నాయుడు, రేణుకమ్మ, మిన్నల రవి, అస్మత్, యాదగిరి, గుర్రప్పశెట్టి, పోలూరు శ్రీనివాసులురెడ్డి, వజ్రం కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

మూగ జీవాలకు బీమా ఏదీ...?
పాత విధానానికి మంగళం - తెరపైకి కొత్త మార్గదర్శకాలు

(విశాలాంధ్ర-తొట్టంబేడు)

సేద్యం ఒక జూదం. ఎపుడు గిట్టుబాటవుతుందో... ఎపుడు దెబ్బతీస్తుందో తెలియదు. రైతు తలరాత ప్రకృతి కరుణపై ఆధారపడింది. అలాంటి అన్నదాతను పాడిపరిశ్రమ ఆదుకుంటోంది. లేదంటే పొట్ట చేత బట్టుకుని ఎన్నో కుటుంబాలు వలస వెళ్లేవే. గత ప్రభుత్వంలో పశువులు ఏదైనా ప్రమాదంలో మృతిచెందితే పాడి పశువుల బీమా పథకం ద్వారా రైతులకు రూ.30 వేలు నష్టపరిహారం అందేది. అయితే వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఈ పథకానికి వైఎస్ఆర్ పశు నష్టపరిహార పథకం అని పేరు పెట్టారు. పథకం పేరు మార్చి ప్రచారం చేసుకున్నారే తప్ప... పరిహారం మాత్రం అందించడంలో మీనమేషాలు లెక్కిస్తున్నారు. ముఖ్యంగా ఉచిత పశు బీమా పథకానికి మంగళం పాడి... కొత్త పథకాన్ని తెరపైకి తీసుకురానున్నట్లు సమాచారం. అక్టోబర్ నుంచే ఈ కొత్త పథకం అమల్లోకి రానుందని పశు సంవర్ధక శాఖ అధికారులు చెబుతున్నారు. అయితే పాత పథకంలో పరిహారం అందాల్సిన లబ్ధిదారులు ఏళ్ల తరబడి నిరీక్షిస్తూనే ఉన్నారు. ఆరు మాసాలుగా ఉచిత బీమా పథకం కార్యకలాపాలు ఆగిపోయినట్లు రైతులు చెబుతున్నారు. తిరుపతి జిల్లా వ్యాప్తంగా గతేడాది 2,125 మంది రైతులకు ఉచిత బీమా పథకం కింద రూ.5.75 కోట్లు పరిహారం అందజేయాల్సి ఉంది. అయితే ఇప్పటి వరకు 195మంది రైతులకు మాత్రమే పూర్తి స్థాయిలో పరిహారం అందించామని... కేవలం 20 మంది పాడి రైతులకు రూ. 60 లక్షల బకాయి మాత్రమే చెల్లించాల్సి ఉందంటూ పశు సంవర్ధక శాఖాధికారులు చెబుతున్న మాట. ఆ పరిహార మొత్తం కూడా సీఎఫ్ఎంస్ ఖాతాల్లో భద్రంగా ఉన్నాయని. త్వరలోనే రైతులకు చెల్లిస్తామంటూ చెబుతున్నారు. అయితే వాస్తవిక పరిస్థితులు అందుకు భిన్నంగా ఉన్నాయి. అధికారిక లెక్కలకు, అందాల్సిన లెక్కలకు పొంతన లేకుండా ఉంది.

పాత పథకానికి మంగళం

పాడి రైతులను ఆదుకునేందుకు పాలక ప్రభుత్వాలు పశు బీమా పథకాన్ని అమలు చేస్తున్నారు. గతంలో ఈ పథకం కింద కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల భాగస్వామ్యంతో పాడి రైతులకు నష్టపరిహారం అందేది. ఈ పథకంలో ప్రతి పాడి రైతు పశువుకు బీమా కోసం ప్రీమియం చెల్లించాలి. ప్రీమియం చెల్లించి పశువు ప్రమాదం లేదా సహజమరణం ద్వారా మృతి చెందితే రాష్ట్ర ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించేది. ఈ పథకం కింద పశువు చనిపోయిన 15 రోజుల్లోగా రైతుకు నష్టపరిహారం ఇవ్వాలి. అయితే పశువు చనిపోయిన రెండు నుంచి మూడు నెలల్లో రైతులకు నష్టపరిహారం అందుతూ వచ్చేది. అయితే వైసీపీ ప్రభుత్వం వచ్చిన తర్వాత 2022లో ఈ పథకాన్ని మార్చి వైఎస్ఆర్ పశు నష్ట పరిహార పథకం పేరుతో జీవో నెం:3 తెచ్చారు. కేంద్ర ప్రభుత్వం భాగస్వామ్యం లేకుండా పూర్తిగా రాష్ట్ర ప్రభుత్వమే బీమాను చెల్లిస్తుంది. రైతులు ఎటువంటి ప్రీమియం చెల్లించాల్సిన అవసరం లేదు. ఈ పథకం ప్రారంభమైన కొత్తలో తమ ప్రభుత్వం రైతులకు కొండంత అండగా నిలిచిందని ప్రభుత్వం గొప్పలు పోయింది. అయితే తర్వాత ఈ పథకాన్ని అటకెక్కించిందని రైతులు ఆరోపిస్తున్నారు. దాదాపు ఆర్నెళ్లుగా ఈ పథకం అగిపోయినట్లు రైతులు చెబుతున్నారు.

80 శాతం రాయితీ

కొత్తగా అమల్లోకి వస్తున్న వైఎస్ఆర్ పశు బీమా పథకం కింద చెల్లించే మొత్తం ప్రీమియంలో 80 శాతాన్ని ప్రభుత్వమే భరిస్తుంది. 20 శాతం మాత్రమే సన్న, చిన్నకారు రైతులు భరించాల్సి ఉంటుంది. నాటు ఆవులు, గేదెలకు రూ.15 వేలు, మేలు జాతి గేదెలు, ఆవులకు రూ.30 వేలు... సన్న జీవాలకు ఒక్కో దానికి రూ. 6 వేలు చొప్పున పరిహారం ఇస్తారు. ఏడాదిలో ఒక రైతుకు గరిష్టంగా ఐదు పశువులకు మాత్రమే బీమా వర్తిస్తుంది. గతంలో ఏదైనా విపత్తు బారిన పడి చనిపోతే ఒక్కోకుటుంబం పరిధిలో 20 సన్నజీవాలకు రూ.1.20 లక్షలకు మించకుండా పరిహారం చెల్లించేవారు. ఇప్పుడు దాన్ని 50 జీవాలకు గరిష్టంగా రూ.3 లక్షల వరకు పరిహారం పొందేలా విస్తరిస్తున్నారు. గతంలో మూడు అంతకంటే ఎక్కువ సంఖ్యలో మరణిస్తేనే సన్నజీవాలకు పరిహారం ఇచ్చేవారు. ఇక నుంచి ఒక్క జీవి మరణించినా పరిహారం అందనుంది. అంతేకాదు తొలిసారి ఎద్దులు, దున్నపోతులతో పాటు కరువు బారిన పడిన పశువులకు కూడా బీమా వర్తింప చేయనున్నారు. దేశీయ ఆవులు, గేదెలకు ఒక్కోదానికి ప్రభుత్వం రూ.924 ప్రీమియం భరిస్తుండగా, లబ్ధిదారులు రూ.291, ఎద్దులు, దున్నపోతులకు లబ్ధిదారులు రూ. 116, మేకలు, గొర్రెలకు ప్రభుత్వం ఒక్కోదానికి రూ.185 భరిస్తుండగా, లబ్ధిదారులు రూ. 46 చెల్లించాల్సి ఉంటుంది.

రెండేళ్లుగా పడిగాపులు: గురవమ్మ, కంచనపల్లి

రెండేళ్ల కిందట గేదె చనిపోయింది. పశుసంవర్ధక శాఖ వైద్యులు పోస్టుమార్టం నిర్వహించారు. రూ.15వేలు పరిహారం వస్తుందని చెప్పారు. అయితే ఇప్పటికీ ప్రభుత్వం నుంచి పరిహారం రాలేదు. రూ. 78వేలు ఖర్చు పెట్టి గేదెను కొనుగోలు చేశాను. పాడి ఆధారంగా జీవిస్తున్నాను. జీవనాధారమైన గేదె పోవడం ప్రభుత్వం ఇవ్వాల్సిన బీమా పరిహారం అందకపోవడంతో ఎప్పటికైనా వేస్తారనే ఆశతో ఎదురు చూస్తున్నాను.

త్వరలోనే పూర్తి బకాయిలు చెల్లిస్తాం: రవికుమార్, పశుసంవర్ధక శాఖ, జేడీప

గతంలో ఉన్న వైఎస్సార్ ఉచిత పశు నష్టపరిహార పథకం అగిన మాట వాస్తవమే. అయితే ఆ పథకం కింద బీమాకు అర్హులైన పాడి రైతులందరికీ పూర్తి స్థాయిలో పరిహారం అందేలా చర్యలు చేపడుతున్నాం. మొత్తం 2,125 మంది రైతులుండగా కేవలం 20 మంది రైతులకు మాత్రమే బీమా ఆగింది. మరో రెండు వారాల్లో బీమా నగదు వారి ఖాతాలకు చేరుతుంది. కొత్త బీమా పథకంపై రైతుల్లో అవగాహన పెంచుతున్నాం.

పద్మనాభ రెడ్డి కుటుంబాన్ని పరామర్శించిన బిషప్

విశాలాంధ్ర-వాకాడు: మాజీ ముఖ్యమంత్రి నేదురుమల్లి జనార్దన్ రెడ్డి సోదరుడు వైసీపీ సెంట్రల్ గవర్నింగ్ కౌన్సిల్ సభ్యులు డాక్టర్ నేదురుమల్లి పద్మనాభరెడ్డి మూడు రోజుల క్రితం మృతి చెందడంతో ఆ కుటుంబాన్ని ఆదివారం విద్యానగర్ హెూలీ ప్రేయర్ చర్చ్ దైవజనులు బిషప్ ఎం జె ప్రదీప్ కుమార్ చర్చ్ కుటుంబ సభ్యులతో కలిసి పరామర్శించారు.ఈ సందర్భంగా పద్మనాభ రెడ్డి కుమారుడు రంజిన్ రెడ్డి తో మాట్లాడుతూ పద్మనాభరెడ్డి బతికున్న రోజుల్లో క్రిస్టియన్ మీద ప్రేమానురాగాలు చూపించేవారని ఏ కార్యక్రమం తలపెట్టిన ముందుండి నడిపించి ఈ ప్రాంతంలో అన్ని వర్గాల వారిని కలుపుకొని ఆదరించే నా తండ్రి లాంటి పెద్దాయన పద్మనాభ రెడ్డి లేకపోవడం తమకు ఎంతో బాధనీ కలిగిస్తుందని ఆయన పరలోకంలో భగవంతుని సన్నిధిలో సంతోషంగా ఉండాలని ఆయన చేసిన సేవలను కొనియాడుతూ పద్మనాభరెడ్డి ఇంటి వద్ద ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించి ప్రార్ధనలు చేశారు.ఆయన వెంట హెూలీ ప్రేయర్ చర్చ్ కుటుంబ సభ్యులు ఉన్నారు.

శివరాజు మృతికి సంతాపం

విశాలాంధ్ర-పుత్తూరు టౌన్: పుత్తూరు, నగరి నియోజకవర్గంలో ప్రాంతాల్లో సుపరిచితుడైన ప్రముఖ క్రషర్ యజమాని వేంపల్లి శివరాజు(72) శనివారం వేకువ జామున వయోభారంతో కన్నుమూశారు. ఆయన మృతికి టిడిపి జిల్లా ఉపాధ్యక్షులు, మాజీ ఎంపీపీ గంజి మాధవయ్య ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఆదివారం మండల పరిధిలోని తిరుమల కుప్పం రాజుల కండ్రిగ గ్రామంలో భౌతిక కాయాన్ని సందర్శించి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన వెంట మండల పార్టీ ప్రధాన కార్యదర్శి బాలాజీ, మాజీ సర్పంచ్ జయ శేఖర్, మోహన్ రాజు మహేష్, ఈశ్వర్, తదితరులు పాల్గొన్నారు.

అక్టోబరు 10 నుండి
శ్రీ ప్రసన్న వేంకటేశ్వరస్వామివారి పవిత్రోత్సవాలు

విశాలాంధ్ర-తిరుపతి: అప్పలాయగుంట శ్రీ ప్రసన్న వేంకటేశ్వరస్వామివారి ఆలయంలో అక్టోబరు 10 నుండి 12వ తేదీ వరకు పవిత్రోత్సవాలు శాస్త్రోక్తంగా నిర్వహించనున్నారు. ఇందుకోసం అక్టోబరు 9న సాయంత్రం అంకురార్పణ జరుగనుంది. యాత్రికుల వల్ల, సిబ్బంది వల్ల తెలియక జరిగే దోషాలవల్ల ఆలయ పవిత్రతకు ఎలాంటి లోపం రానీయకుండా నివారించేందుకు పవిత్రోత్సవాలు నిర్వహించడం ఆనవాయితీ. పవిత్రోత్సవాల్లో మొదటి రోజైన అక్టోబరు 10న పవిత్ర ప్రతిష్ఠ, అక్టోబరు 11న పవిత్ర సమర్పణ, పవిత్ర హెూమాలు చేపడతారు. చివరిరోజు అక్టోబరు 12న మహాపూర్ణాహుతి, పవిత్ర విసర్జన జరుగనుంది. పవిత్రోత్సవాల సందర్భంగా ప్రతి రోజు ఉదయం శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ ప్రసన్న వేంకటేశ్వరస్వామివారి ఉత్సవర్లకు స్నపన తిరుమంజనం నిర్వహిస్తారు.

చరిత్రను సజీవంగా నిలిపేది ఫోటో
విజన్ ఫోటోగ్రఫీ స్టూడియో ప్రారంబించిన మోహిత్ రెడ్డి

విశాలాంధ్ర -తిరుపతి రూరల్ : కాలగర్భంలో కలిసిన చరిత్రను సజీవంగా నిలుపగలిగే శక్తి ఒక్క ఫోటో, వీడియోకు మాత్రమే ఉందని తుడా చైర్మెన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి అన్నారు. ఆదివారం తిరుపతి రూరల్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం ఎదురుగా అవిలాలలో ఏర్పాటైన "విజన్ ఫోటోగ్రఫీ" స్టూడియోను మోహిత్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా మోహిత్ రెడ్డి మాట్లాడారు. ఫోటో, వీడియోల ద్వారా చెదరని జ్ఞాపకాలను, మధుర స్మృతులను, సజీవ దృశ్యాలను జీవిత కాలం భద్రపరుచుకోవచ్చని తెలిపారు. డబ్బా కెమెరాల నుంచి స్మార్ట్ ఫోన్ ల వరకు ఎన్నో మార్పులు, మరెన్నో పరిణామాలు చోటు చేసుకున్నాయని పేర్కొన్నారు. "విజన్ ఫోటోగ్రఫీ" స్టూడియో ప్రజాదరణ చూరగొనాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా స్టూడియో నిర్వహకులు దేవేంద్ర, మాదేష్ లకు అభినందనలు తెలియజేశారు.

ముత్యాలమ్మ కు ప్రత్యేక పూజలు

విశాలాంధ్ర - చిల్లకూరు : తూర్పు కనుపూరులో వెలసిన శ్రీ ముత్యాలమ్మ అమ్మవారికి ఆదివారం ఉదయం మూలమూర్తికి అభిషేకం పూజలు అనంతరం ప్రత్యేక పూజా కార్యక్రమాలను ఆలయ అర్చకులు అత్యంత భక్తి, శ్రద్దలతో నిర్వహించారు. అదిక సంఖ్యలో భక్తులు అమ్మవారికి మొక్కుబడులు చెల్లించుకొని పొంగళ్ళు నైవేద్యంగా సమర్పించి అమ్మవారిని దర్శించు కున్నారు. ఆలయ ధర్మకర్తల మండలి ఛేర్మపర్సన్ సిద్దారెడ్డి ఇంద్రసేనారెడ్డి సూచనలతో ఆలయ కార్యనిర్వహణాధికారి కొమ్మలపూడి నవీన్ కుమార్ తమ సిబ్బంది సహకారంతో భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా అన్ని ఏర్పాట్లు చేశారు. భక్తులకు తీర్ధ ప్రసాదాలను పంపిణీ చేశారు.

ముక్కంటి అన్నదానానికి రూ.లక్ష విరాళం

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తీశ్వర ఆలయ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నిత్యాన్నదాన పథకానికి నెల్లూరుకు చెందిన రేబల ముత్తు రజనీకాంత్ రెడ్డి పేరున ప్రసన్నాంబ అనే భక్తురాలు ఆదివారం రూ.లక్ష విరాళంగా అందించారు. ఆలయ కార్య నిర్వహణాధికారి కేవీ సాగర్ బాబు ఈ విరాళం స్వీకరించారు. దాతకు కృతజ్ఞతలు తెలియచేసి దర్శన ఏర్పాట్లు చేశారు. దర్శనానంతరం గురుదక్షిణామూర్తి సన్నిధిలో ఆలయ పండితులు ఆశీర్వచనం ఇచ్చారు. స్వామి అమ్మవార్ల జ్ఞాపిక, తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులు పాల్గొన్నారు.

ప్రతిభ చాటిన విద్యార్థులు

విశాలాంధ్ర తిరుపతి క్రైమ్ : తిరుపతిలో స్మైల్ ఫౌండేషన్ నిర్వహించిన ఎస్ఎక్స్‌ప్లోరర్స్ కార్నివాల్లో తిరుపతి జిల్లాలోని వివిధ ప్రభుత్వ పాఠశాలల నుండి ఎంపికైన 59 మంది ప్రతిభావంతులైన విద్యార్థులు స్టమ్ (సైన్స్, టెక్నాలజీ, ఇంజినీరింగ్,గణితం) రంగాలలో తమ వినూత్న ఆలోచనలను ప్రదర్శించారు. మొత్తం 35 "మార్పు ప్రాజెక్టులు" ఇక్కడ ప్రదర్శించబడ్డాయి. వీటిని 2,500 మంది విద్యార్థుల వినూత్న ఆలోచనలు నుండి ఎంపిక చేశారు. ఎస్ఎక్స్‌ప్లోరర్స్ జూనియర్ ప్రోగ్రామ్ అనేది గ్లోబల్ ఫ్లాగ్‌షిప్ సోషల్ ఇన్వెస్ట్మెంట్ విద్యా కార్యక్రమం. స్మైల్ ఫౌండేషన్ ఆంధ్రప్రదేశ్‌లోని తిరుపతి, నెల్లూరు, తెలంగాణలోని ఖమ్మం, హనుమకొండ, జనగాం, మహబూబాబాద్, వరంగల్ జిల్లాలు, కేరళలోని త్రిసూర్ జిల్లాల్లోని 203 పాఠశాలల్లో ఈ కార్యక్రమాన్ని అమలు చేస్తోంది. 6, 7 అకడమిక్ గ్రేడ్‌లలోని 10 నుండి 12 సంవత్సరాల వయస్సు గల 25,000 మంది పాఠశాల విద్యార్థులకు ప్రయోజనం చేకూరుస్తోంది.విద్యార్థుల్లో అభివృద్ధి లక్ష్యాలను ప్రోత్సహించడంలో ప్రపంచ సమస్యలకు స్థానిక పరిష్కారాలను కనుగొనడంలో స్మైల్ ఫౌండేషన్ ప్రయత్నాలు ప్రశంసనీయమన్నారు. అనంతరం ప్రతిభ దాటిన పలువురు విద్యార్థులకు అవార్డులు ప్రధాన చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

లయన్స్ క్లబ్ సహకారంతో తాగునీటి సరఫరా

విశాలాంధ్ర-సూళ్లూరుపేట: సూళ్లూరుపేట పట్టణం లోని వట్రపాలెం వెనక వైపు ఉన్న దువ్వూరు నల్లారెడ్డి పాలెం వాసులకు ఉచితంగా తాగు నీటిని అందించే వసతిని లయన్స్ క్లబ్ అఫ్ సూళ్లూరుపేట షార్ అద్వర్యం లో ప్రారంభించారు, ఆదివారం ఉచిత త్రాగు నీటి సరఫరా ను సెయింట్ గోబిన్ జనరల్ మేనేజర్ మోహన్ రెడ్డి చేతులు మీదుగా ప్రారంభించడం జరిగింది. చెన్నైలోని ప్రైవేట్ లిమిటెడ్‌కు చెందిన మానస కారుణ్య మరియు ప్రాజక్టు చైర్మన్ లలిత రెడ్డి సహాయ సహకారాలతో ఈ ఉచిత త్రాగు నీటి సరఫరాను అందించడం జరిగింది, తాగునీటి సదుపాయం అందుబాటులో లేని దువ్వూరు నల్లారెడ్డి పాలెం వాసులు లయన్స్ క్లబ్ వారు నీటి వసతి కల్పించడం పట్ల కృతజ్ఞతలు తెలియజేసారు, లయన్స్ క్లబ్ అఫ్ సూళ్లూరుపేట షార్ అధ్యక్షులు ఆదిశేషా రెడ్డి, కార్యదర్శి శ్రీనివాసులు జెట్టి ,కోశాధికారి అప్పారావు సారధ్యం లో ఈ కార్యక్రమం జరిగింది.

డ్యూరోప్లై భాగస్వాములకు సత్కారం

విశాలాంధ్ర- తిరుపతి క్రైమ్: భారతదేశ ప్రీమియం, అత్యంత అనుభవం కలిగిన ప్లైవుడ్ తయారీ సంస్థ, ప్రముఖ సంస్థలలో ఒకటైన డ్యూరో ప్లై 'డ్యూరో లెజెండ్' కార్యక్రమం లో దక్షిణ భారతదేశానికి చెందిన నైపుణ్యం కలిగిన భాగస్వాములను సత్కరించింది. ఈ సందర్భంగా డ్యూరోప్లై ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్, చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ అఖిలేష్ చిట్లాంగియా మాట్లాడుతూ, "డ్యూరోప్లై ఒక బ్రాండ్‌గా ప్రీమియం నాణ్యతకు పర్యాయపదంగా మారింది. డ్యూరో లెజెండ్స్ వారి విధేయత, ప్రయత్నాలు, కృషికి ప్రతిఫలం పొందారు. లెజెండ్ స్కిల్డ్ భాగస్వాములు కూడా ఈ గుర్తింపు పొందినందుకు తమ సంతృప్తిని వ్యక్తం చేశారు. దక్షిణ భారతదేశంలోని ఇళ్లలో డ్యూరో ప్లై ప్రీమియం ప్లైవుడ్‌ను విస్తృతంగా స్వీకరించే దిశగా తమ ప్రయత్నాలను పునరుద్ధరిస్తామని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో అసంత ప్రతినిధులు పాల్గొన్నారు.

చంద్రబాబు అరెస్టుకు మౌననిరసన దీక్ష

విశాలాంధ్ర - చిల్లకూరు : మాజీముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అరెస్టుకు నిరసనగా చిల్లకూరు మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు ఉచ్చూరు వెంకటేశ్వరరెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో, జాతిపిత మహాత్మాగాంధీ అనుసరించిన పద్ధతిలోమౌన నిరసన రిలే నిరాహారదీక్ష చేపట్టారు. గూడూరు అసెంబ్లీ నియోజకవర్గం మాజీ యంయల్ ఏ, తెలుగుదేశం పార్టీ సమన్వయకర్త పాశిం సునీల్ కుమార్ సూచనలతో గాంధీ టోపీలు ధరించి దీక్షలో ఉన్నామని తెలిపారు. చంద్రబాబు కు న్యాయస్థానంలో తీర్పు వెలువడే వరకు ఏదో ఒక రూపంలో, నిరసన కార్యక్రమాలు చేస్తామని పేర్కొన్నారు. మట్టం శ్రావణి రెడ్డి, కమ్మువారిపాళెం నాయుడు, వల్లపేడు నాగరాజు, అన్నం మునిశేఖర్ గౌడ్, కీరవాణి, కలవకొండ చిరంజీవి దంపతులు, ఆబాక రమణారెడ్డి, మేకల కుమార్, యేరూరు ప్రవీణ్ రెడ్డి, మహిళా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పట్టపగలే భారీ చోరీ
15 సవర్ల బంగారం, రెండు లక్షల నగదు అపహరణ



విశాలాంధ్ర-తిరుపతి క్రైమ్ : తిరుపతి నగరంలోని కొర్లకుంట బాలాజీ హాస్పిటల్, వెనుక ఉన్న భవనం మొదటి అంతస్తులో చోరుడు తన చేతివాటం ప్రదర్శించిన. బాధితులు కథనం మేరకు శనివారం ఉదయం 10 గంటలకు షాప్ కెళ్ళిన ఇంటి యజమాని రాత్రి 10 గంటలకు వచ్చి చూడగా ఇంటి ఇనుప గేటుకు ఉన్న తాళం బద్దలు అయి ఉండడంతో చోరీ జరిగినట్లు తెలిపారు. వెంటనే బాధితులు పోలీసులకు సమాచారం ఇవ్వగా క్లూస్ టీం తో సంఘటన స్థలం చేరుకొని పరిశీలించి ఫింగర్ ప్రింట్ ఆధారాలను సేకరించారు. గ్రేవ్ కేసు కావడంతో బాధితురాలు ఫిర్యాదు మేరకు తిరుపతి క్రైమ్ పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు ప్రారంభించారు.